# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 120 | మంగళవారం 29 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3


# రాష్ట్ర ప్రగతిపై పగ

**బుసలు కొడుతున్న వైసీపీ విషనాగు**

**పెట్టుబడులను అడ్డుకోవడమే లక్ష్యం**

**నాడు కియ, అమరావతి.. నేడు ఉర్సా**

**భూ కేటాయింపులపై దుష్ప్రచారం**

**ఉర్సాకు రూ.కోటి, రూ.50 లక్షలకు భూమి**

**కానీ.. 99 పైసలకే ఇచ్చినట్లు జగన్ అసత్యాలు**

**విశాఖలో రూ.కోటికే నాడు వైసీపీ కేటాయింపులు**

**నేడు ప్రభుత్వం అదే విధంగా కేటాయిస్తే గగ్గోలు**

**ఉర్సా క్లస్టర్స్ అంతర్జాతీయ సంస్థ..**

**దావోస్ లో ఒప్పందం కుదుర్చుకున్న తెలంగాణ**

**అయినా అనామకం అన్నట్లుగా వైసీపీ అవాకులు**




అధికారంలో ఉన్న ఐదేళ్లూ పారిశ్రామికవేత్తలను బెదరగొట్టడం, పెట్టుబడిదారులను తరిమివేయడం! అధికారం పోయాకా... అదే పని! పెట్టుబడులపై తప్పుడు ప్రచారంతో విషం చిమ్మడం! 'మళ్లీ మేమొస్తాం' అంటూ భయపెట్టడం!

వైసీపీ నేతల తప్పుడు మాటలు... జగన్ రోత పత్రికలో తప్పుడు రాతలు! అప్పుడూ.. ఇప్పుడూ... జగన్ లక్ష్యం ఒకటే! ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావొద్దు! రాష్ట్రం అభివ ృద్ధి చెందొద్దు! 2014-19 మధ్య అమలు చేసిన కుట్రలకు ఇప్పుడు మళ్లీ తెరలేపారు. అవగాహన లేని మాటలు... అర్ధ సత్యాలు... అసత్యాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే... 'ఉర్సాకు ఉచితంగా భూములు ఇచ్చేశారు' అంటూ జగన్ రోత పత్రిక అక్కసు వెళ్లగక్కింది. ఉర్సా సంస్థ ఊరూపేరూ లేనిదన్నట్లుగా అభివరి?ంచింది. పెట్టుబడుల విషయంలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వైఖరికి ఈ కథనం అద్దం పట్టింది. అసలు విషయం ఏమిటంటే... ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒక అంతర్జాతీయ సంస్థ. మరో విషయం ఏమిటంటే... ఆ సంస్థకు భూములు ఉచితంగా ఇవ్వలేదు.

**ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారమా?**

పరిశ్రమలు రావాలంటే... ప్రోత్సాహకాలు కల్పించాలి. అందులో... భూమిని రాయితీ ధరకు కేటాయించడం కూడా భాగం. వచ్చే పెట్టుబడి, కల్పించే ఉద్యోగాలు, భూమి ఇచ్చే ప్రాంతాన్ని బట్టి ధర నిర?యిస్తారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇంకా బాగా తెలిసి ఉండాలి. కానీ... పరిశ్రమలకు భూకేటాయింపులపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారు. పరిశ్రమలకు భూకేటాయింపులంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదు. కానీ, వైఎస్ హయాంలో భూకేటాయింపులను పక్కాగా 'క్విడ్ ప్రోకో' కోసం వాడుకున్నారు. ఊరూపేరూ లేని





# 2 మేయర్ పీఠాలు టీడీపీ కైవసం

**విశాఖలో పీలా, గుంటూరుకు కోవెలమూడి కుప్పం, తుని, పాలకొండ చైర్‌పర్సన్ స్థానాలూ టీడీపీ ఖాతాలోకే**

రెండు ప్రధాన నగరాలు, రెండు పట్టణాలు, ఒక నగర పంచాయతీలో టీడీపీ కూటమి పాగావేసింది. విశాఖ, గుంటూరు నగరాల మేయర్ స్థానాలను.. కుప్పం, తుని మున్సిపల్, పాలకొండ నగర పంచాయతీ చైర్‌పర్సన్ పదవులను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్‌గా టీడీపీకి చెందిన 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. జీవీఎంసీ మేయర్‌గా ఉన్న గొలగాని హరివెంకటకుమారిపై కూటమి కార్పొరేటర్లు ఇటీవల ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఆమె పదవి నుంచి వైదొలగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేయర్ ఎన్నికకు సోమవారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కూటమి అభ్యర్థిగా పీలా పేరును జనసేన ఎమ్మెల్యే వంశీక ృష? శ్రీనివాస్ ప్రతిపాదించగా.. బీజేపీ ఎమ్మెల్యే విషు?కుమార్‌రాజు బలపరిచారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో పీలా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఆయనకు ధ్రువీకరణ పత్రం అందజేసి మేయర్‌గా ప్రమాణం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన పీలాను కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతోపాటు అధికారులు, కూటమి నేతలు అభినందించారు. విశాఖ కార్పొరేషన్‌లో 98 స్థానాలుండగా.. గత ఏడాది వరకు వైసీపీకి 59, టీడీపీకి 28, జనసేన 3, బీజేపీ, సీపీఎం, సీపీఐలకు తలొకటి.. నలుగురు స్వతంత్ర కార్పొరేటర్లు ఉండేవారు.

## కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయి



**అభివృద్ధిపై బురద చల్లుతున్నాయి**

**వాటి పట్ల అప్రమత్తంగా ఉండండి**

**ప్రజలనూ అప్రమత్తం చేయండి**

**త్వరలోనే ఇండస్ట్రియల్ పార్కులు**

**కూటమి నేతలతో సీఎం టెలికానారెన్స్**

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గాయం

**జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయం**

**సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించిన కేటీఆర్**

**వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు వెల్లడి**



## రైతుబంధు దోపిడీకే ధరణి తెచ్చారు



**పేదలను ఆ పోర్టల్ ఎన్నో కష్టాల్లోకి నెట్టింది**

**భూ భారతితో ధరణి మోసాలకు చెక్**

**నాలుగేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో లక్షల ఎకరాలు కబ్జా అయ్యాయని.. ఆ పోర్టల్ పేదలకు ఎన్నో కష్టాలు తెచ్చిందని, రైతుబంధు నిధులను దోచుకునేందుకే ధరణిని తెచ్చారని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో భూములు లేకున్నా ఒక్కొక్కరు 20-30 ఎకరాలకు పట్టా పుస్తకాలు స ృష్టించుకొని రైతుబంధును కాజేసేందుకు ధరణి ఉపయోగించుకున్నారని విమర్శించారు. ధరణితో తలెత్తిన సమస్యలకు చెక్‌పెట్టి రైతుల భూ రికార్డులకు, భూములకు రక్షణ కల్పిచేందుకు 'భూ భారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సన్న బియ్యం పథకానికి వచ్చిన మంచి పేరు భూభారతి చట్టానికి కూడా వస్తుందని చెప్పారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతామని పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేటలో, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక గత సర్కారులో పెండింగ్‌లోఉన్న 5,45,000 భూ సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు.

# రాష్ట్ర ప్రగతిపై పగ

కంపెనీలకు అడ్డగోలుగా భూములు కేటాయించడం, వారు ఆ భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టుకుని సొమ్ములు చేసుకుని దుకాణం మూసేసి వెళ్లిపోవడం! ఇదీ వైఎస్ హయాంలో జరిగింది. ఇప్పుడు జరుగుతున్నది అది కాదు! పరిశ్రమలకు భూకేటాయింపులపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఏఐ, డేటాబేస్ కంపెనీలపై ప్రభుత్వం ద ృష్టి సారిస్తోంది. అందులో భాగంగా ఆ రంగంలో అంతర్జాతీయంగా పేరున్న కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తోంది. ఉర్సా క్లస్టర్స్ కూడా అందులో భాగంగానే రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధమైంది. కానీ... అదేదో అనామక సంస్థగా, ప్రభుత్వ పెద్దల బినామీది అన్నట్లుగా వైసీపీ విషం చిమ్ముతోంది.

**ఇదీ... ఉర్సా నేపథ్యం...** అంతర్జాతీయ కంపెనీలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేటప్పుడు ముందుగా అక్కడ స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ)ను ఏర్పాటు చేసుకుంటాయి. ఉర్సా క్లస్టర్స్ అంతర్జాతీయంగా పేరున్న నిపుణులతో ఏర్పాటైన కంపెనీ. అభివ ృద్ధి చెందే రాష్ట్రాల్లో ఏపీని ఒకటిగా భావించడంతోపాటు సొంత రాష్ట్రంపై మమకారంతో... సంస్థ యాజమాన్యం ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. అందులో భాగంగా ఇక్కడ రెండు నెలల క్రితం ఎస్పీవీని ఏర్పాటు చేసుకుంది. అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు గురించి అవగాహన ఉన్నవారికి ఎవరికైనా ఈ విషయం తెలుస్తుంది. కానీ జగన్ మాత్రం ఉర్సా కంపెనీ రెండు నెలలు ముందు పెట్టిన కంపెనీ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. రెండు నెలల కిందట పెట్టింది ఎస్పీవీ మాత్రమే! అసలు కంపెనీ ఎప్పటి నుంచో ఉన్నదే! ఇది వాస్తవం!

**'99 పైసలు'... పచ్చి అబద్ధం** 'ఉర్సా క్లస్టర్స్‌కు ఎకరా 99 పైసలకు భూమి కేటాయించారు. ఇడ్లీ కూడా రూపాయికి రాదు' అంటూ వైఎస్ జగన్ వెకిలి వ్యాఖ్యలు చేస్తుండటం గమనార్హం. వాస్తవానికి... ప్రభుత్వం ప్రఖ్యాత ఐటీ సంస్థ టీసీఎసకు విశాఖ ఐటీ పార్కులో 99 పైసలకు 21 ఎకరాలను లీజుకు కేటాయించింది. అదే ఐటీ పార్కులో ఉర్సాకు ఎకరా రూ.కోటికి, కాపులుప్పాడులో ఎకరా రూ.50 లక్షల చొప్పున ధర నిర?యించింది. భూకేటాయింపులు చేసినా వారికి సేల్ డీడ్ చేయలేదు. పెట్టుబడులు పెట్టిన తర్వాతే ఆ భూమిని వారికి అప్పగిస్తామని కేబినెట్ భేటీలో స్పష్టంగా తీర్మానించారు. ఇవన్నీ జగన్‌కు తెలియక కాదు. కానీ... రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేయడం, ప్రభుత్వంపై బురదజల్లడం లక్ష్యంతోనే ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారనేది సుస్పష్టం.

**నాడు జగన్ చేసిందీ ఇదే...** ప్రస్తుత ప్రభుత్వం ఉర్సాకు భూకేటాయింపులు చేసిన విశాఖలో డేటాసెంటర్ పార్కు ఏర్పాటు చేస్తామన్న అదానీ ఎంటర్‌ప్రైజ్‌సకు 130 ఎకరాలు కేటాయిస్తూ 2021 అక్టోబరులో జగన్ కేబినెట్ తీర్మానించింది. అదానీతోపాటు చాలా కంపెనీలకు ఎకరా కోటి చొప్పున విశాఖ ఐటీ పార్కులో జగన్ హయాంలో భూకేటాయింపులు చేశారు. అప్పుడు సక్రమం అయింది ఇప్పుడు తప్పు ఎలా అవుతుందన్నది ప్రశ్న!

**కియా మొదలు.. ఉర్సా వరకు..** అబద్ధాలు, అర్ధసత్యాలని తెలిసీ జగన్, ఆయన రోత పత్రిక తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తోందంటారా? దీని వెనుక భారీ కుట్ర ఉందని ప్రభుత్వం అనుమానిస్తోంది. 2014–19 మధ్య కూడా జగన్ ఇలాగే వ్యవహరించారు. అనంతపురంలో కియా పరిశ్రమకు ఇచ్చిన రాయితీలు, భూకేటాయింపులపైనా ఇలాగే దుష్ప్రచారం చేశారు. ప్రస్తుతం... ఉపాధి కల్పనలో, రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చడంలోనూ కియా ముందు వరుసలో ఉంది. ఇక... రాజధాని అమరావతిపై వైసీపీ చేసిన దుష్ప్రచారం అంతా ఇంతా కాదు. వరదలు వస్తే మునిగిపోతుందని, రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కున్నారని రాజధానికి నిధులు సమకూరుస్తున్న ప్రపంచ బ్యాంకుకు, ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలకు ఫిర్యాదులు చేశారు. కోర్టుల్లో కేసులు వేశారు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించారు. అవన్నీ... తప్పుడు ఆరోపణలే అని స్పష్టంగా రుజువైంది. ఇప్పుడూ మళ్లీ అదే పంథాను అనుసరిస్తున్నారు. పెట్టుబడిదారుల విశ్వసనీయతపై సందేహాలు లేవనెత్తడం, వాళ్ల ప్రతిష‘ను దెబ్బతీయడమనే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు.

# 2 మేయర్ పీఠాలు టీడీపీ కైవసం

కూటమి ప్రభుత్వం వచ్చాక పలువురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనల్లో చేరారు. ప్రస్తుతం టీడీపీకి 48, జనసేనకు 14, బీజేపీకి ఇద్దరు కార్పొరేటర్లు ఉన్నారు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కు 1987లో మొదటిసారి టీడీపీ నుంచి డీవీ సుబ్బారావు మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆ పార్టీ నుంచి ఎన్నికైనది పీలా శ్రీనివాసరావే కావడం విశేషం. ఇక గుంటూరు కార్పొరేషన్ మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర(నాని) ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికలో కూటమి తరఫున కోవెలమూడి, వైసీపీ అభ్యర్థిగా అచ్చాల వెంకటరెడ్డి బరిలో నిలిచారు. 2021 కార్పొరేషన్ ఎన్నికల్లో 57 స్థానాలకు గాను వైసీపీకి 47, టీడీపీకి 8, జనసేనకు 2 వచ్చాయి. గత ఏడాది టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక వైసీపీ నుంచి 16 మంది కార్పొరేటర్లు టీడీపీలో, మరో నలుగురు జనసేనలో చేరారు. దీంతో కూటమి బలం 30కి చేరింది. ఎంపీ–కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు, ఒక టీడీపీ ఎమ్మెల్సీ సహా 61 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. కోవెలమూడికి 34, వైసీపీకి 27 ఓట్లు వచ్చాయి. కోవెలమూడి 7 ఓట్ల మెజారిటీ గెలుపొందినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవతేజ ప్రకటించారు. ఈ మేరకు డిక్లరేషన్ ఫామ్‌ను అందజేశారు. నాని పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు మాధవి, నసీర్ అహ్మద్, రామాంజనేయులు తదితరుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత జీఎంసీ నుంచి ప్రత్యేక వాహనంపై భారీ ర్యాలీ నిర్వహించారు సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మున్సిపాలిటీ నాలుగేళ్ల తర్వాత టీడీపీ వశమైంది. ఈ ఎన్నికల్లో 24 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైసీపీ అభ్యర్థి, వైస్‌చైర్మన్–2 ఎస్‌డీ హఫీజ్‌కు 9 ఓట్లు, టీడీపీ అభ్యర్థి సెల్వరాజ్‌కు 15 ఓట్లు లభించాయి. కాకినాడ జిల్లా తుని మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి నార్ల భువనసుందరి,

వైస్ చైర్మన్‌గా ఆచంట రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో వైసీపీకి పెద్ద షాక్ తగిలింది. జగన్ ఇటీవల పాలకొండ వచ్చి నగర పంచాయతీ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి చైర్‌పర్సన్ పదవి చేజారకుండా చూసుకోవాలని చెప్పినా ఫలితం లేకపోయింది. టీడీపీ అభ్యర్థి ఆకుల మల్లీశ్వరి చైర్‌పర్సన్ పదవికి నామినేషన్ వేశారు. ఇప్పటికి రెండు సార్లు కోరం లేక ఎన్నిక వాయిదా పడింది. సోమవారంనాటి ఎన్నికల్లో మల్లీశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయి

"రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నాయి. అభివ ృద్ధిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ విషయంలో మనం అప్రమత్తంగా ఉంటూ ప్రజలనూ అప్రమత్తం చేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. మే 2న ప్రధాని అమరావతి సభపై సోమవారం కూటమి పార్టీల నేతలతో ఆయన టెలికానారేన్స్ నిర్వహించారు. చేస్తున్న మంచి పనుల గురించి వివరించే బాధ్యత ఎమ్మెల్యేలు, మంత్రులు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకున్నా.. ఎన్ని ఇబ్బందులున్నా అధిగమిస్తూసంక్షేమం, అభివ ృద్ధిపై ద ృష్టి పెట్టామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ముందుకు వెళ్తున్నామని తెలిపారు. వచ్చే నెలలో రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఎలాగైతే ఉండాలో రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి రాజధాని ఉండాలన్నారు. అభివ ృద్ధి వికేంద్రకరణ ఎన్డీయే విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యాసంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశామన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివ ృద్ధి చేస్తామని, ఇదే తమ విధానమని స్పష్టం చేశారు.

తెలంగాణకు హైదరాబాద్, కరా?టకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధాని నగరాల నుంచే 70 శాతం ఆదాయం వస్తోందని గుర్తు చేశారు. "మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమ ృద్ధిగా ఆదాయం సమకూరుతుంది. అమరావతి అందరిదీ. రాష్ట్రానికి ఆత్మ లాంటిది. మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలకడంతోపాటు సభను విజయవంతం చేద్దాం. రాజధాని పునర్నిర్మాణ పనులతో అభివ ృద్ధికి మళ్లీ ఊపిరిపోద్దాం' అని పిలుపిచ్చారు. సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా పార్టీ నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామని.. రాబోయే రోజుల్లో 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేసి 'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంట్రప్రెన్యూర్' అనే లక్ష్యాన్ని సాధిస్తామన్నారు.

# ఉద్యోగులు కాదు ఉద్యోగాలిచ్చేవారు కావాలి

**దేశంలోని 7 బెస్ట్ వర్సిటీలు రాజధానిలోనే**

**అమరావతి అన్‌స్టాపబుల్**

**క్వాంటమ్ వ్యాలీగా ఏపీని మలుస్తా**

**విద్యార్థులతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విట్‌లో 4 బ్లాకులు ప్రారంభించిన సీఎం**

ఇప్పుడంతా నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్తు.. ఈ రంగంలో రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలపాలి. అందువల్ల నాకు ఇప్పుడు కావాల్సింది లక్షల రూపాయల జీతాలు తీసుకునే ఉద్యోగులు కాదు.. ఇప్పుడు సంస్థలు స్థాపించే ఎంటర్‌ప్రెన్యూర్లదే రాజ్యం. ఉద్యోగాలు కల్పించేవారే ఇప్పుడు నాకు కావాలి. ఐటీ మాదిరిగా రాబోయే కాలమంతా క్వాంటమ్ కంప్యూటర్లదే. క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుంది. ఐటీ కోసం సిలికాన్ వ్యాలీవైపు చూసినట్లే క్వాంటమ్ టెక్నాలజీ కోసం ప్రపంచమంతా ఏపీవైపు చూడాలి. అందుకు తగిన విధంగా తీర్చిదిద్దుతా.. ఇన్నోవేషన్ హబ్‌గా మార్చుతా.

దేశంలోని ఏడు బెస్ట్ యూనివర్సిటీలు అమరావతిలో రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇక ఇప్పుడు అమరావతి అన్‌స్టాపబుల్ అంటూ వ్యాఖ్యానించారు. విట్ అమరావతి, ఎస్ఆర్ఎమ్, అమ ృత్ వంటి సంస్థలు ఇప్పటికే ఉండగా త్వరలో బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, టాటా ఇన్నోవేషన్ సెంటర్ రాబోతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి సోమవారం వీఐటీ అమరావతి యూనివర్సిటీ సోమవారం నిర్వహించిన 'వీ–లాంచ్‌ప్యాడ్ 2025' కార్యక్రమంలో పాల్గొన్నారు. 4 కొత్త హాస్టల్ బ్లాకులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. 'ప్రపంచ అత్యుత్తమ సంస్థలను, విజ్ఞానాన్ని మీ ముందుకు తీసుకొచ్చి పెడతా.. అందిపుచ్చుకోండి. 'అంటూ ఉత్సాహపరిచారు. మంత్రి కందుల దుర్గేశ్, విట్ చాన్స్‌లర్ జీ. విశ్వనాథన్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. సీఎం ఏమన్నారంటే..

**బాధ్యత తీసుకుంటా..** "విట్ అధినేత విశ్వనాథన్ 20 ఏళ్ల రాజకీయ జీవితంలో అన్నాదురై, కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో కలిసి పనిచేశారు. 2014లో నన్ను కలిసి అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆయన 200 ఎకరాలు అడగ్గా, 100 ఎకరాలు ఇచ్చాను. వారికి మరింత భూమి ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. రాబోయే ఏడేళ్లలో 50 వేల మంది విట్‌లో చదివేలా అభివ ృద్ధి చేసే బాధ్యత యాజమాన్యం తీసుకోవాలి. ప్రపంచంలోని టాప్ 100 వర్సిటీల్లో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్‌వన్‌గా ఉండాలి."

**మేధోసంపత్తి తెలుగువారి సొంతం** 'నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్ సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5 శాతమే అయినప్పటికీ ఐఐటీల్లో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్లా మన తెలుగువారే సత్తా చాటుతున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయి, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం. అలాంటి మేధోసంపత్తి తెలుగువారి సొంతం. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు. మన ఐక్యతను దెబ్బతీయలేవు. రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. విశాఖకు కొత్త ఎయిర్ పోర్టు, మెట్రోతో పాటు గూగుల్ రాబోతోంది. రాయలసీమలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపడతాం. అనంతపురంలో లేపాక్షి మొదలు ఓర్వకల్లు వరకూ నాలెడ్జ్ హబ్‌గా తయారుచేస్తాం. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివ ృద్ధి చేస్తాం. భవిష్యత్తు డ్రోన్లదే. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తాం.




## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గాయం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. రోజూవారీ వ్యాయామంలో భాగంగా జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా తాను గాయపడినట్లు కేటీఆర్ తెలిపారు. దీంతో వైద్యులను సంప్రదించగా, వారు కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నానని కేటీఆర్ తన పోస్టులో వివరించారు. గాయం నుంచి త్వరగా కోలుకొని, వీలైనంత త్వరగా తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివ ృద్ధి పనులపై నియంత్రణ స్థానిక సంస్థలకే

పట్టణ స్థానిక సంస్థల్లో మున్సిపల్ నిధుల వినియోగానికి సంబంధించి ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసింది. పబ్లిక్‌హెల్త్, శానిటేషన్, నీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు పట్టణ స్థానిక సంస్థలు పూర్తి ఆర్థిక నియంత్రణ కలిగేలా మార్గదర్శకాలు రూపొందించారు. కొత్త విధానం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. పట్టణ స్థానిక సంస్థల్లో నిధుల వ్యయాన్ని రెండు కేటగిరీలుగా విభజించారు. నిర్వహణ వ్యయం: పారిశుధ్య కార్మికులు, తాగునీటి సరఫరా కార్మికుల వేతనాలు, వాహనాల మరమ్మతులు, విద్యుత్ చార్జీలు, క్రిమిసంహారక మందుల కొనుగోలు, రోడ్లు, డ్రైన్లు, వీధిలైట్లు, కమ్యూనిటీ టాయ్‌లెట్లు, పార్కులను నిర్వహణ వ్యయంగా పరిగణిస్తారు. మూలధన వ్యయం: కొత్త రోడ్లు, డ్రైన్లు, వాటర్ పైప్‌లైన్లు, మురుగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, డంపింగ్ యార్డులు, కంపోస్టింగ్ యూనిట్లు, ఫాగింగ్ మెషిన్ల కొనుగోలు, చిన్న వీధిలైట్లు ఏర్పాటు, కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల నిర్మాణాలను మూలధన వ్యయంగా పరిగణిస్తారు.

**అభివ ృద్ధి వ్యయంలో ఎస్సీ, ఎస్టీ, మహిళలకూ వాటా** మున్సిపల్ కార్పొరేషన్లు తమ రాబడుల నుంచి కనీసం 30 శాతం నిధులను మూలధన వ్యయం కోసం ఖర్చు చేయవచ్చు. సెలక్షన్ అండ్ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలు 28, గ్రేడ్–1, 2 మున్సిపాలిటీలు 25, గ్రేడ్–3, నగర పంచాయతీలు 20 శాతం ఖర్చు చేయవచ్చు. నాన్ గ్రాంట్ ఆదాయాల నుంచి కనీసం 30 శాతం ప్రజారోగ్యం కోసం వాడుకోవచ్చు. నిల్వ నిధులను తాగునీటి సరఫరాకు 20, డ్రైనేజీకి 13, రోడ్లకు 19, వీధిలైట్లకు 7, రిక్రియేషన్ సౌకర్యాలకు 10, మార్కెట్‌లు, భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, టాయ్‌లెట్లకు 17 శాతం నిధులు వినియోగించుకోవచ్చు. కనీసం 40 శాతం నిధులను పట్టణాల్లో మురికివాడల్లో మౌలిక వసతులు, జీవనోపాదుల వ ృద్ధికి వాడుకోవచ్చు. మొత్తం వార్షిక ప్రణాళికలోని 17.10 శాతం షెడ్యూల్ కులాలకు, 5.33 శాతం షెడ్యూల్ తెగలకు కేటాయించాలి. అభివ ృద్ధి వ్యయం ఎస్సీలకు 15, ఎస్టీలకు 7.5, మహిళలు, పిల్లలకు 5 శాతం ఖర్చు చేస్తారు. వీధిలైట్లకు, తాగునీటి వనరులకు విద్యుత్ చార్జీల చెల్లింపులు మొదటి ప్రాధాన్యంగా ఉండాలి. ఈ బిల్లులు చెల్లించేవరకూ ఏ ఇతర బిల్లులు చెల్లించరాదు.

## పద్మభూషణ్ బాలయ్యకు సీఎం అభినందనలు

పద్మభూషణ్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక ృష?కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. కళా,సేవా,రాజకీయరంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న బాలయ్య మరిన్ని నూతన శిఖరాలు అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటున్నానని 'ఎక్స్'లో చంద్రబాబు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా బాలయ్యకు అభినందనలు తెలిపారు.

## బాలకృష్ణకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు



హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలక ృష? రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ పురస్కారం స్వీకరించిన సందరరేగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బాలక ృష?కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చారిత్రక, పౌరాణిక, జానపద పాత్రల్లో ఆయన నటన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుందన్నారు. ప్రజాసేవలో, కళాసేవలో బాలక ృష? మరిన్ని మైలురాళ్లు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు పద్మభూషణ్ అవార్డు స్వీకరించిన తమిళ నటుడు అజిత్‌కు కూడా పవన్ అభినందనలు తెలిపారు.

**మరెన్నో విజయాలు సాధించాలి: అచ్చెన్న** మరోవైపు బాలక ృష? పద్మభూషణ్ అందుకోవడంపై మంత్రి అచ్చెన్నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వారసుడిగా సినీరంగంలో అడుగుపెట్టి, తనదైన ముద్ర వేస్తూ.. తల్లి బసవతారకం స్మారకంగా క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న ఆయన మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇదే రాజధాని

అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా చూడాలంటే ఫేజ్–2 భూసమీకరణ తప్పనిసరి అని ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని రైతులకు తెలిపారు. సోమవారం సాయంత్రం రాజధాని రైతులు, రైతుకూలీలతో ఉండవల్లి నివాసంలో చంద్రబాబు సుమారు గంటన్నరపాటు సమావేశమయ్యారు. ఈ సందరరేగా ఆయన రాజధాని అభివ ృద్ధిపై రైతుల అపోహలకు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేయిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. రాజధాని అవసరాలకు అదనంగా భూమిని సమీకరించాల్సి ఉంటుందని వివరించారు. "గతంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 5 వేల ఎకరాలు భూసేకరణ చేస్తే అంత ఎందుకని చాలా మంది ప్రశ్నించారు. ముందుచూపుతో అంత భూమి సేకరించబట్టే నేడు అంతర్జాతీయ విమానాశ్రయంతోపాటు పెద్ద పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి అక్కడ భారీ ఎత్తున ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి. అక్కడ చుట్టుపక్కల భూముల ధరలూ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం. రాజధాని కోసం స్వఛరేదంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం కలిగేలా ఏ కార్యక్రమం.. నిర?యం ఉండదు." అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందరరేగా సీఎం ఏమన్నారంటే..

**బంధుమిత్ర సపరివారంగా రండి..** "క ృషా?నదిపై మరో మూడు, నాలుగు వారధులు వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు వస్తాయి. దీనివల్ల ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించడం వల్ల పెద్ద ఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసమీకరణ కారణంగా ఈ ప్రాంతంలో భూముల ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. అంతర్జాతీయ విమానాశ్రయం వస్తేనే అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుంది. లేని పక్షంలో మున్సిపాలిటీగానే మిగిలిపోతుంది. మీకు అమరావతిని మున్సిపాలిటీగా చూడాలని ఉందా లేక అంతర్జాతీయ నగరంగా చూడాలని ఉందా? అమరావతి రాజధానిని విధ్వంసం నుంచి అభివ ృద్ధి వైపు తీసుకెళుతున్నాం. ప్రధాని మోదీ మే 2న అమరావతి వస్తున్నారు. అమరావతి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. ప్రధాని సభకు బంధుమిత్ర సపరివారంగా రావాలి."

**రైతుల పోరాటం వల్లే అమరావతి సురక్షితం..** "రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నాం. ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారు. దేవతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు.

# పేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవడంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు విఫలం

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28 నిబంధనలు పాటించని ఫేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని పిఎస్వైఎఫ్ (ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య) రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి ఆధ్వర్యంలో తాసిల్దార్ గంగయ్య కు వినతి పత్రం అందజేత స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ రోడ్డు లోని రోడ్డు పక్కన ఉన్న ఫేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్అఫిలియేషన్ నామ్స్ ప్రకారం విశాలవంతమైన గదులు ఎటువంటి శబ్దాలు పొల్యూషన్లు లేని చోట అన్ని వసతులతో రెండు ఎకరాల స్థలం నందు ఏర్పాటు చేయవలసిన ఇంటర్మీడియట్ కాలేజ్ ని ఒక బైపాస్ రోడ్డు అనుకొని నాలుగు అంతస్తుల బిల్డింగ్ నందు అపార్ట్మెంట్ లో నడుపుతున్న అకాడమీ పేరుతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులైన ఆర్జెడి గారు ఆర్ ఐ ఓ గారు పూర్తిగా విఫలం చెందారని నీట్,జేఈఈ మెయిన్స్,ఎంసెట్,వంటి పేర్లతో కోచింగ్ సెంటర్ ను కాలేజీ గా మార్చి పోయిన సంవత్సరం పరిమిషన్ లేకున్నా కూడా నడిపి ఇంటర్ అడ్మిషన్లు చేసుకుంటే ఇంటర్మీడియట్ అధికారులు ఇటువంటి కాలేజీలపైన చూసి చూడనట్లు వ్యవహరించడం జరిగింది అలాగే ఈ సంవత్సరం కూడా అక్రమ అడ్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేసుకుంటూ మేము అన్ని కోర్సులకు కోచింగ్ఇస్తామంటూ ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేసుకుంటూ డొనేషన్ల రూపంలో లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి మోసపూరితంగా అడ్మిషన్లు చేసుకోవడం జరుగుతోంది కనీసం పార్కింగ్ ప్లేస్ కానీ సైకిల్ స్టాండ్ గాని గ్రౌండ్ గాని లేని కాలేజీకి గుర్తింపు ఇచ్చిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని ఇటువంటి మోసపూరిత కాలేజీలపై చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని ఎటువంటి హాస్టల్ పర్మిషన్ లేకుండా కూడా హిందూ స్మశానం ఎదురుగా ప్రైవేటు బిల్డింగ్ లో ఫేస్ అబ్బాయిల హాస్టల్ను ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి సంఘటనలు వల్ల ఏదైనా సమస్య జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని చెప్పేసి విద్యార్థి యువజన సమాఖ్యగా జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి జిల్లా జడ్జి గారికి తెలియజేస్తూ ఉన్నాము ఈ కాలేజీ యొక్క గుర్తింపును వెంటనే రద్దుచేసి కాలేజీ ని అక్కడి నుండి తరలించాలని ప్రమాదానికి నిలువుగా ఉన్న ఆ కాలేజీని తక్షణమే



తొలగించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ కృతిక శుక్ల గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తున్నాం తక్షణమే ఆ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తాసిల్దార్ గంగయ్య గారికి వినతిపత్రంతో ఫిర్యాదు చేయడం జరిగినది తక్షణమే కలెక్టర్ గారికి పంపుతామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు బాబు,పిఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో విద్యుత్ కోతలు ప్రారంభమవుతాయి.



మంత్రాలయం ఏప్రిల్ 28 పల్లె వెలుగు (ప్రతినిధి)

ప్రజలు ఇంట్లో ఇన్వర్టర్లు ఇన్‌స్టాల్ చేసుకుంటారు. కానీ ఇన్వర్టర్‌లోని బ్యాటరీ ఎంతకాలం ఉంటుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ప్రతి బ్యాటరీకి జీవితకాలం ఉంటుంది. ఆతర్వాత బ్యాటరీని మార్చడం అవసరం. మీఇంట్లో ఇన్‌స్టాల్ చేసిన ఇన్వర్టర్ బ్యాటరీని మార్చాల్సిన సమయం ఆసన్నమైతే దీని గురించి తెలుసుకుందాం. బ్యాటరీ ఎన్ని సంవత్సరాలు ఉంటుంది? బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రకారం. ఇన్వర్టర్ బ్యాటరీ సాధారణంగా మూడు నుండి ఐదు సంవత్సరాల వరకు ఉంటుంది. అయితే బ్యాటరీ జీవితకాలం బ్యాటరీని ఎలా ఉపయోగిస్తున్నారు. బ్యాటరీని సరిగ్గా నిర్వహిస్తున్నారా? లేదా అనేదానిపై ఆధారపడి ఉంటుంది. బ్యాటరీ జీవితకాలం మీఇన్వర్టర్‌లో ఇన్‌స్టాల్ చేసిన బ్యాటరీ రకంపై ఆధారపడి ఉంటుంది. మీరు సరైన సమయంలో బ్యాటరీని వాటర్‌తో నింపుతారా లేదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అదనంగా, బ్యాటరీ నట్ దగ్గర కార్బన్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఈ కార్బన్‌ను కూడా తొలగించడం అవసరం. కరెంటు పోయిన తర్వాత మీరు ఉపకరణాలను ఉపయోగిస్తే, బ్యాటరీపై లోడ్ పెరగవచ్చు. మీకు ఉన్న ఈఅలవాటు వల్ల, బ్యాటరీ త్వరగా పాడైపోతుంది. బ్యాటరీని మార్చడానికి మీరు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావచ్చు. ఇన్వర్టర్ బ్యాటరీని ఎప్పుడుమార్చాలి? ఇన్వర్టర్ బ్యాటరీ గతంలో ఉన్నంత కాలం మన్నికగా లేకపోతే, బ్యాటరీని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోండి. బ్యాటరీ బ్యాకప్ తగ్గడంతో పాటు, బ్యాటరీ పదేపదే పాడైపోతే లేదా వేడెక్కడం ప్రారంభిస్తే, వెంటనే బ్యాటరీని మార్చడం మంచిది. ఇన్వర్టర్‌లో అతిముఖ్యమైన విషయం లోడ్. ఇన్వర్టర్‌ను ఎప్పుడూ ఓవర్‌లోడ్ చేయవద్దు. ఇది ఇన్వర్టర్‌కు హానికరం. మీ ఇన్వర్టర్ 500 వోల్ట్ ఆంప్స్ అయితే, మీరు ఇన్వర్టర్‌పై 380 వాట్ల కంటే ఎక్కువ లోడ్. ఉంచకూడదు. అయితే చాలా ఇన్వర్టర్లు ఓవర్‌లోడ్‌కు సంబంధించిన ట్రిప్పర్‌ను కలిగి ఉంటాయి. అయితే, కొన్నిసార్లు అది దెబ్బ తింటుంది. ఇన్వర్టర్‌పై ఉన్న లోడ్‌ను మనం తెలుసు కోలేము. అటువంటి పరిస్థితిలో ఇన్వర్టర్ కాలిపోయే అవకాశం ఉంది. ఇన్వర్టర్‌ను బాగా వెంటిలేషన్ ఉన్న ప్రదేశంలో ఉంచండి. దానిని గోడకు అటాచ్ చేయవద్దు. మీరు గుర్తుంచు కోవలసిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇన్వర్టర్‌ను ఎప్పుడూ తడి గుడ్డతో శుభ్రం చేయకూడదు. ఇది ఇన్వర్టర్ దెబ్బతినవచ్చు. మీరు దానిని శుభ్రం చేయాలని అనుకుంటే పొడి వస్త్రాన్ని ఉపయోగించండి.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ఆడిట్ చేయాలి



## ప్రజల సమస్యలను ఓపిగ్గా వినాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు.....పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) లో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి పోలీస్ శాఖ లో 1400, డిఆర్‌ఓ వద్ద 1100, ఏడి సర్వేయర్ వద్ద 540, డ్వామా పిడి వద్ద 50, హౌసింగ్ పిడి వద్ద 67, వ్యవసాయ శాఖ వద్ద 79, డిఎంహెచ్ఓ వద్ద 97 పెండింగ్ ఉన్నాయని, అలాగే కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ల వద్ద కూడా ఎక్కువ సంఖ్యలో అర్జీలు ఆడిట్ పెండింగ్ ఉందని, త్వరితగతిన వీటిని ఆడిట్ చేసి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రభుత్వ సేవలకు సంబంధించి సివిల్ సప్లైస్, అన్న క్యాంటీన్, రెవెన్యూ, సర్వే, వైద్యం, మైనింగ్ తదితర శాఖల మీద ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ (సిటిజన్ ఫీడ్ బ్యాక్) తీసుకుంటున్నారని, ఇందుకు సంబంధించి మొదటి సారి ఫిర్యాదు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తిని పిలిపించి మాట్లాడాలన్నారు.. రెండు సార్లు రిపీట్ ఐతే జాయింట్ కలెక్టర్, మూడు సార్లు అయితే జిల్లా కలెక్టర్ మాట్లాడతారన్నారు...సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఫీడ్ పై మండలాల వారీగా సమీక్షలు నిర్వహించి,,లోపాలు ఏవైనా ఉంటే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో అధికారులు ప్రజలతో ఏ విధంగా మాట్లాడుతున్నారు, ప్రజల సమస్యలను ఓపికతో వింటున్నారా లేదా అని వివరాలు తీసుకుంటున్నారని, మద్దికెర, హొలగుంద, వెల్దుర్తి మండలాల తహసీల్దార్ లు ప్రజల సమస్యలను ఓపిగ్గా వినలేదని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు..అలాగే ఫిర్యాదుల పరిష్కారంలో గోనెగండ్ల, మద్దికెర, హొలగుంద, కర్నూలు అర్బన్ మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు.. ఈ అంశాల పై సమీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించుకోవాలని కలెక్టర్ డిఆర్‌ఓ, సెట్కూరు సీఈఓ ను ఆదేశించారు... అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేసి, వారి నుండి సానుకూల స్పందన పొందేలా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 25, కర్నూలు ఆర్డీఓ వద్ద 24, పత్తికొండ ఆర్డీఓ వద్ద 11, డీఆర్డీఏ పిడి వద్ద 6, సర్వే ఏడి వద్ద 4, అటవీశాఖ, సివిల్ సప్లైస్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. సునయన ఆడిటోరియంలో కలెక్టర్ వేదిక పై నుండి కిందకు దిగి వచ్చి విభిన్న ప్రతిభావంతుల నుండి, సునయన ఆడిటోరియం బయట అర్జీ దారుల నుండి వినతులను స్వీకరించారు.. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు..



# సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలను నిరోధించేందుకు బ్యాంకర్లతో సమావేశం

విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో పోలీస్ కమిషనర్ కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ నేపధ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాల మేరకు రూరల్ నందిగామా మరియు తిరువూరు పరిధిలోని ఆయా పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని బ్యాంకులలో బ్యాంకు అధికారులతో మరియు అక్కడకు వచ్చిన ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరాల్లో "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆహారాది రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బ్యాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందరాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నావళి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేసారు. ఈ క్రమంలో ప్రజలు ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని అవగాహన కల్పించారు



## మైలవరం పోలీసుల నుండి ప్రజలకు సందేశం లేదా హెచ్చరిక



మైలవరం మండలం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 28 చాలా కుటుంబాలు మైలవరంలోని గుర్రప్ప కోన, అగస్త్యేశ్వర కోన, గైబుసా వలి దర్గా, మైలవరం రిజర్వాయర్ మొదలైన ప్రదేశాలకు సెలవులను ఆనందంగా గడిపేందుకు వస్తారు. కానీ కొంతమంది వ్యక్తులు ఈత రాకున్నా, నీటిలో సరదాగా ఆడుకోవాలని లేదా ఈత కొట్టాలని రిజర్వాయర్ పరిధిలోని చాల చోట హెచ్చరిక సంకేతాలు ఉన్నా లెక్క చేయక వెల్లి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. చెరువులు, జలపాతాలు, బావులు, కాలువలు మరియు జలాశయాలు వంటి నీటి వనరులను సందర్శించినప్పుడు దయచేసి మీరు మీ కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోండి. ప్రాణాలను పణంగా పెట్టే సరదాలు మనకు అవసరం లేదు. దయచేసి జాగ్రత్తగా ఉండండి. సి. శ్యామ్ సుందర్ రెడ్డి, మైలవరం

## రాజంపేట మండలం లో ప్రతి గ్రామంలోనూ

# దర్జాగా బెల్ట్ షాపులు.



రాజంపేట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 28 నిర్వాహకులకు పుష్కలంగా రాజకీయ అండదండలు...అనుమతి లేకుండా మద్యం దుకాణాల తో పాటు పర్మిట్ రూములు ఏర్పాటు...ఒక్కొక్క మద్యం బాటిల్ పై రూ 20 నుంచి 40 వరకు వసూలు చేస్తున్న వైనం...టీ దుకాణాలతో పాటు తెల్లవారు జామునే ప్రారంభమవుతున్న మద్యం దుకాణాలు.....రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నా మని ఉత్తర ప్రగలాలు.. కొరవడిన పర్యవేక్షణ.. నిద్రావస్థలో అబ్కారీ శాఖ...

# గ్రంధాలయ పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు.

## బేతంచెర్ల గ్రంధాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం నిర్వహించిన మధుశేఖర్.



బేతంచెర్ల ఏప్రిల్ 28( పల్లె వెలుగు) బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ నెల 28 వతేది నుండి జూన్ నెల నుండి 6 వ తేది వరకు జరుగు సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రామ్ ను సోమవారం నాడు గ్రంథాలయ అధికారి ఈ.మధు శేఖర్, గ్రంథాలయ పితామహుడు అయిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు మారావు చిత్ర పటానికి పూలమాల వేసి ఆయన గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం ను ప్రారంభించడం జరిగింది.ఇందులో గ్రంథాలయ అధికారిమధు శేఖర్ తోపాటు జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ జాకీర్ హుసేన్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ కృష్ణ? ప్రియ మరియు పాఠకులు, విద్యార్థులు ఈ సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం లో పాల్గొనడం జరిగింది.

## శారీరక విభిన్న ప్రతిభావంతులయిన వీరపల్లి శంకరరావుకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని ఉచిత పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి...



ఏలూరు చీఫ్ బ్యూరో ,ఏప్రిల్ 28, పల్లె వెలుగు సోమవారం:జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో శారీరక విభిన్న ప్రతిభావంతులయిన జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు వీరపల్లి శంకర రావు రూ 65 వేలు విలువచేసే మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని జిల్లా కలెక్టరు ఉచిత పంపిణీ చేశారు.మూడు చక్రాల బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేయవలసినదిగా కోరుచూ పిజిఆర్ యస్ కార్యక్రమము నందు గతంలో అర్జీ సమర్పించుట జరిగింది. దీంతో జిల్లా కలెక్టరు స్పందించి మూడు చక్రాల వాహనాన్ని మంజూరు చేసి ఈ రోజు పంపిణీ చేయుట జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మూడు చక్రాల బ్యాటరీ వాహనం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకుని కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి సూచించారు.మూడు చక్రాల బ్యాటరీ వాహనం ఉచిత అందజేసినందులకు వీరపల్లి శంకరరావు జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని తాత్కాలిగా మున్సిపల్ చైర్మన్ ఎంఎంజి గౌస్



ఆదోని ప్రతినిధి ఏప్రిల్ 28, పల్లె వెలుగు: ఆదోని పురపాలక సంఘం తాత్కాలిక చైర్మన్‌గా వైస్ చైర్మన్ గా ఉన్న ఎంఎంజి గౌస్ ను నియమిస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ. గతంలో ఉన్న బోయ శాంతి పై ఇటీవల అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ పదవి నుంచి దింపిన సంగతి తెలిసిందే..

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను కలిసిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు



మచిలీపట్నం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణా? జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు. ఫిషింగ్ హార్బర్ %c% పోర్టు పనుల పరిశీలనార్థం మచిలీపట్నానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితను జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హోంమంత్రి,జిల్లా ఎస్పీ క ృష్ణా?జిల్లా సంబంధించిపలు విషయాలపై చర్చించారు.

# దేశ వ్యాప్తంగా బి.సి. కుల గణన చేపట్టాలని, 52%రిజర్వేషన్లు అమలు చేయాలి

**కడప పల్లె వెలుగు ఇంచార్జ్ ఏప్రిల్ 28** కడప గ్రీవెన్స్ లో డిఆర్ఓ గారికి వినతిపత్రం అందజేస్తున్న బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు దేశ వ్యాప్తంగా జనాభాలో 60% పైగా వున్న బి.సి. కులాలు నేటికి వెనుకబాటు తనములో ఉన్నాయి. 1931వ సం?లో కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టారని, అప్పటినుండి నేటి వరకు కుల గణన చేపట్టలేదన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం కులాల వారీగా కుల గణన తక్షణం చేపట్టాలని మరియు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బి.సి. జనాభా సంఖ్య స్పష్టతతో పాటు సామాజిక, ఆర్థిక విద్యాపరమైన వెనుకబాటు తనాన్ని రూపు మాపే దిశగా ముందుకు వెళ్లగలుగుతారు. కనుక కుల గణన చేపడితే జనాభా శాతం మరియు సామాజిక స్థితిగతులను ఖచ్చితంగా గుర్తించవచ్చు. తద్వారా అందరికి న్యాయమైన అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ నిర?యం సమాజములో సమానత్వాన్ని సామాజిక న్యాయం ఖచ్చితంగా జరుగుతుంది. బి.సి.ల రక్షణ చట్టం 33% మహిళా రిజర్వేషన్లలో బి.సి. మహిళల వాటా తేల్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ప్రక్కన ఉన్న తెలంగాణ, తమిళనాడు, బిహార్ పలు రాష్ట్రాలల్లో కుల గణన చేపట్టారు. మన రాష్ట్రములో కూడా కుల గణన చేపట్టాలని రిజర్వేషన్లు అమలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ డిమాండ్ చేస్తుందన్నారు సామాజిక అభివందనములతో...

డి.యం.ఓబులేసు యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్



# రూ. 2.5 కోట్ల విలువగల 72
# ఎర్రచందనం దుంగలు స్వాధీనం





## ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ ఒక లారీ, మరో కారును స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్

**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో 72 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక లారీ, ఒక కారు స్వాధీనం చేసుకుని, ఏడుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేసి కాటూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పంగూరు మెయిన్ రోడ్డు దొమ్మరపాళెం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. సోమవారం ఉదయం ఒక కారు, దాని వెనుక ఒక లారీ కొద్దీ దూరం లో ఆపి, అందులోని వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చేరుకుని చుట్టుముట్టారు. లారీని పరిశీలించగా అందులో 72 ఎర్రచందనం దుంగలు కమీపించాయి. వాటి విలువ సుమారు రూ. 2.5కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వాహనాల్లో ఉన్న వారిని అరెస్ట్ చేయగా వారిలో నలుగురు తిరుపతి జిల్లాకు చెందిన వారు గాను, మరో ముగ్గురిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీలు వీ. శ్రీనివాసులురెడ్డి, షరీఫ్ లు విచారించగా సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మాధవీలత,రవీంద్రనాథ్ లకు ఘన సన్మానం





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28. పల్లె వెలుగు**):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ లో తొలిసారిగా ఏర్పడిన అప్సా రాష్ట్ర మహిళ విభాగమునకు సంబంధించిన కార్యక్రమం విదాన్ ఫంక్షన్ హాల్ ,కనురు, విజయవాడ నందు జరిగినది.ఈ కార్యక్రమంలో శ్యమ్. మాధవీలత ని కరస్పాండెంట్ రవీంద్ర హై స్కూల్, నంద్యాల ఎ.పి. ప్రైవేట్ స్కూలు అసోసియేషన్, రాష్ట్ర కార్యవర్గంలో స్టేట్ అడిషినల్ జనరల్ సెక్రటరీ పదవికి నియమించడము జరిగినది.ఈ సందర్భముగా ఏ.పి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మరియు అసోసియేషన్ సభ్యులందరి అద్వర్యంలో స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ గా ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలను చేపట్టడం జరిగినది. అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి మాధవీలత ని సన్మానించి, నియామక పత్రమును ఇచ్చి సత్కరించడము జరిగినది. అలాగే నంద్యాల జిల్లా అసోసియేషన్ రవీంద్రనాథ్ ని రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భముగా మిద్దె శాంతిరాముడు , (అడ్వకేట్) వెదుర్ల రామచంద్ర రావు , వర్ధం శెట్టి రాజారామ్ , ప్రసాద్ , చెన్నం పల్లి రాజశేఖర్ , పడకన్ల సుబ్రమణ్యం మరియు బాల అకాడమి పాఠశాల ఉపాధ్యాయ మరియు ఉపాధ్యయేతర సిబ్బంది, మాధవీలత మరియు రవీంద్రనాథ్ ఇటువంటి ఎన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.



# పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "78" ఫిర్యాదులు.



**కృష్ణాజిల్లా విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం 28 తేదిన పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.యస్ ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 78 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. సోమవారం నాడుఅందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 49, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 03, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 04, దొంగతనాలకు సంబంధించినవి 05 , కొట్లాటకు సంబంధించినవి 08, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 09, మొత్తం 78 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్.,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.



# నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక



**కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్28 పల్లె వెలుగు** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం కడపకు ఒక రోజు పర్యటన నిమిత్తం రానున్నారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. నగరంలోని ఎర్రముక్క పల్లిలో రూ.3.66 కోట్లతో నిర్మించనున్న సీపీ బ్రౌన్ అదనపు స్మారక గ్రంథాలయం, బాషా పరిజ్ఞానం కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఆర్ట్స్ కాలేజీ సమీపంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న స్టార్టప్ హబ్ భవన సముదాయ నిర్మాణానికి కూడా మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హార్టికల్చర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హార్టికల్చర్ కన్ క్లేవ్-2025 కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 45 వినతులు.
## కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 45 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 35 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునిక ృష?, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, ఆరని సంధ్య, అనిల్ కుమార్ విచ్చేసి తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ ఎదురుగా కాలువలు సరి చేయాలని, అన్నారావు కూడలి వద్ద రోహిణి అపార్ట్మెంట్ వద్ద నీటి సమస్య పరిష్కరించాలని, తిరుచానూర్ వెళ్ళే మార్గంలో గరుడ వారధి పనులు సక్రమంగా పూర్తి చేయాలని, మధురానగర్ వద్ద యూ.డి.ఎస్. పనులు పూర్తి చేయాలని, జయస్యాం థియేటర్ సమీపంలో కూలెందుకు సిద్ధంగా ఉన్న భవనాన్ని పరిశీలించాలని, సూరయ్య కట్ట వద్ద ఆక్రమించి నిర్మించిన స్థలం చూడాలని, కొర్లగుంట వద్ద సి.సి.రోడ్డు నిర్మించాలని, గిరిపురం లో గుంతల రోడ్డు సరి చేయాలని అలాగే పలువురు సమస్యలు పరిష్కరించాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి సి పి మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

## అర్జీదారుల నుండి అందిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలి

### సమస్య తమ శాఖ పరిధిలోనికి కానిపక్షంలో నిర్ణీత గడప వరకు ఉంచకుండా వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేయాలి
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు** సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతంలో నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 246 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వీకరించిన అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారం కానీ ఎడల మండల స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య తమ శాఖ పరిధిలోనిది కానప్పుడు నిరీ?త గడప వరకు వేచి ఉండకుండా సంబంధిత శాఖకు ఎండార్స్ చేయాలని ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్న శాఖలకు ఏప్రిల్ 30న గూగుల్ మీట్ ద్వారా వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని, సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు, ఎలా పరిష్కరించవచ్చు, తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులపై వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) ఏప్రిల్ 28 :** కుప్పం రైల్వే మార్గంలో మల్లనూరు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ ృద్ధురాలి మ ృతదేహం సోమవారం రైలు పట్టాలపై లభ్యమయింది. ఈ మ ృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు జారిపడి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు రైల్వే పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఈ మ ృతదేహం ఆచూకీ తెలిసినవారు రైల్వే పోలీసులను సంప్రదించాలని రైల్వే అధికారులు ఓ ప్రకటనలో కోరారు.

## కుమారుడ్ని ట్రోల్ చేయడం పట్ల బుమ్రా భార్య ఆవేదన

టీమిండియా స్టార్ పేసర్, ముంబయి ఇండియన్స్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా భార్య, ప్రముఖ స్పోర్ట్స్ ప్రెజెంటర్ సంజనా గణేశన్ సోషల్ మీడియాలో నెటిజన్లపై, ట్రోలర్స్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుమారుడు అంగద్‌ను ఉద్దేశించి వస్తున్న అనవసర కామెంట్లు, ట్రోల్స్‌పై ఆమె ఘాటుగా స్పందించారు. చిన్నారిని వినోద వస్తువుగా చూడటంపై మండిపడ్డారు.

**అసలేం జరిగిందంటే..?** ఆదివారం వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌కు బుమ్రాకు మద్దతుగా సంజనా గణేశన్, వారి కుమారుడు అంగద్ హాజరయ్యారు. ఈ మ్యాచ్‌లో బుమ్రా అదుతేంగా రాణించి 4 వికెట్లు పడగొట్టడంతో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. బుమ్రా వికెట్లు తీస్తున్న సమయంలో స్టాండ్స్‌లో ఉన్న అంగద్‌పై కెమెరామెన్ దృష్టి సారించారు.

# జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ అందించిన మెరుగైన సేవలకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ కు ఎంపిక



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28,పల్లె వెలుగు** భీమవరం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు త్వరలో తలసేమియా పిల్లలకు సెంటర్ ఏర్పాటు చేసి చికిత్సను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి తెలిపారులి సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సేవలకు గోల్డ్ మెడల్ ను సాధించడం అభినందనీయమని, దీనికి కృషి చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది అభినందనీయులన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మే 8న రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా విజయవాడ రాజ్ భవన్ లో నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ జిల్లా శాఖ ప్రెసిడెంట్ చదలవాడ నాగరాణి అవార్డును అందుకోనున్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందుతున్న సేవలను గుర్తించి గోల్డ్ మెడల్ కు ఎంపిక చేయడం జరుగుతుంది. దీనిలో పశ్చిమగోదావరి జిల్లా 2022-23 నుండి 2024-25 వరకు వరుసగా మూడు సంవత్సరాలపాటు గోల్డ్ మెడల్ ను సాధించడం జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్ మే 28న భీమవరం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ నందు తలసేమియా పిల్లలకు తల సేమియా సెంటర్ ఏర్పాటుకు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఐ ఆర్ సి ఎస్



జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ ఎం ఎస్ వి ఎస్ బద్రి రాజు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు

# రైతులకు అద్భుతమైన ఉత్పత్తులను అందించడం మా లక్ష్యం







### పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభం సీఈవో నరసింహారావు, చైర్మన్ శ్రీనివాస్ రావు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని ఎద్దుల మార్కెట్ రోడ్ నందు మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను సీఈవో నరసింహారావు, చైర్మన్ నందిగం శ్రీనివాసరావు ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీఈవో నరసింహారావు, చైర్మన్ నందిగం శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ శర్మ లు మాట్లాడుతూ మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ గత 29 సం"రాలు గా నాణ్యమైన సేంద్రియ, జీవన ఎరువులు మరియు ఆగ్రో కెమికల్స్ లాంటి అదుతేమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ అని తెలిపారు. అలాగే ఎమ్మిగనూరులో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించుటకు ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని, ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగాను మరియు నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని, ఈ పరిసరాల గ్రామాలలో అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని, అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు అందిస్తుందని తెలిపారు. రైతులకు కావలసిన పంటల విషయాలను, పంటలను, చీడ, పీడలను అరికటుటకకు కావలసిన విషయాలను తెలుపుటకు మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ ను మరియు రైతుల పంటలను క్షేత్ర స్థాయిలలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలుపుటకు ఫీల్డ్ ఆఫీసుర్లును రైతులకు అందుబాటలో ఉంచుతామని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ జి. హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శర్మ, జనరల్ మేనేజర్ కే. శివ సాగర్ బాబు, రీజినల్ మేనేజర్ రవీంద్ర శెట్టి, అయ్య స్వామి ఏ ఆర్ ఎస్ ఎం బిటి రామానాయుడు కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఇంతవరకు 12,380 మంది రైతుల నుంచి 1.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..

**ఇంతవరకు రూ. 206.7 కోట్లు చెల్లింపు.. రభీధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.,**

**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 28 : పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో 2024-25 రభీ సీజన్ కు సంబంధించి 12,380 మంది రైతుల నుంచి 1,55,529 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. రైతుల నుంచి ఇంతవరకు 359.27 కోట్ల రూపాయల విలువైన ధాన్యం కొనుగోలు చేయగా అందులో ఇంతవరకు 206.71 కోట్ల రూపాయలను రైతుల



యొక్క ఆధార్ అనుసంధానిత ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన 150.30 కోట్లు రూపాయలు జమచేయు ప్రక్రియలో ఉందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రారంభించిన 126 రైతు సేవాకేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఏజెన్సీల ద్వారా ఎఫ్ఏ క్యూ నిబంధనల ప్రకారం విక్రయించుకుని ప్రభుత్వం నిర?యించిన కనీస మద్దతు ధర పొందవచ్చున్నారు. రైతుల యొక్క శ్రేయస్సు కొరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ఏజెన్సీల వద్ద గోనెసంచులు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధంచి రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా, ఫిర్యాదులు చేయుటకు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08812-230448, 7702003584, 7569562076 నెంబర్లకు తెలియజేయవచ్చున్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజరు పి.ఎస్.ఆర్. మూర్తి, డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బపై అప్రమత్తత అవసరం..

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 28 :పల్లె వెలుగు** ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ హాల్లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డి ఎం హెచ్ ఓ ఆర్. మాలిని, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్ లతో కలెక్టర్ సమీక్షించారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజూ తగినన్ని నీళ్లు తాగడం, నేరుగా ఎండ వేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. ముఖ్యమైన పనుల మినహా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని సూచించారు. పిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులు ఎండాకాలం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలు,అధికారులు, సిబ్బంది బయటకు వెళ్లే సమయంలో తల కప్పుకునే విధంగా టోపీలు, గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించాలన్నారు. ఆరోగ్యన్నీ దృష్టిలో ఉంచుకుని ఆల్కహాల్, మత్తు పదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు. అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శుభ్రమైన తాగునీటినే ఉపయోగించాలని, కూల్‌డ్రింక్స్, అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. వడదెబ్బతగిలి అపస్మారక పరిస్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదని, వీలయినంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలన్నారు. చెమట పట్టక పోవడం, వణుకు పుట్టడం మగత నిద్ర లేదా కలవరింతలు, శరీర ఉష్?గ్రత పెరగడం, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం వడదెబ్బ లక్షణాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో, గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు దీన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు

## కుప్పంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంబరాలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) ఏప్రిల్ 28 :** కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో సెల్వరాజ్ విజయం సాధించడం పట్ల కుప్పం టిడిపి నాయకులు సోమవారం టపాకాయలు కాల్చి ఊరేగింపుగా సంబరాలు జరుపుకున్నారు. కుప్పం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, నూతనంగా ఎన్నికైన కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో అర్జీ పరిష్కారంపై అధికారులకు అభినందనలు తెలిపిన అర్జీదారులు..



**ఏలూరు, చీఫ్ బ్యూరోఏప్రిల్, 28 : పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తమ సమస్య పరిష్కారం కావడంపై అశోక్ నగర్ కు చెందిన శేఖర్ నగర్, రెసిడెన్సియల్ వెలేర్ అసోషియేషన్ సభ్యులు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. సదరు అభినందనలు తెలుపుతూ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీ, కరస్పాండెంట్ అంబికా సుబ్బారావు సోమవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వికి లేఖను అందజేశారు. శేఖర్ నగర్ లో శ్రీ వీరమాచనేని కళ్యాణ మండపం రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణకు, ప్రమాధాల నియంత్రణకు, యువత మోటార్ సైకిళు తో సవారీలు, స్టంట్లు నివారించడానికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో అర్జీని అందజేశామని సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు అడిగిన వెంటనే 5 రోజుల్లో ట్రాఫిక్ నియంత్రణకొరకు స్పీడ్ బ్రేకర్లు యుద్ధప్రాతిపధికన ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ, డిఎస్పీలకు తమ అసోషియేషన్ తరపున సమిష్టిగా, ఐక్యంగా ముక్తకంఠంతో ప్రశంసలు, అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అంకితభావం, చిత్తశుద్ధి, సేవాభావం ఉద్యోగధర్మం కలిగిన అధికారులు ఏలూరు లో పనిచేయడం ఏలూరు ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అసోషియేషన్ ప్రెసిడెంట్ కె. ప్రసన్న కూమారి, గౌ. ప్రెసిడెంట్ ఎస్. సాంబశివరావు, సహాయ కార్యదర్శి అంబికా సుబ్బారావు తెలియజేశారు.

## తంబళ్లపల్లె మల్లయ్య కొండ వద్ద బి కొత్తకోట మండల వాసి అనుమానాస్పద మృతి



**అన్నమయ్య జిల్లా పల్లె వెలుగు ˇ ప్రతినిధి ఏప్రిల్ 28** అన్నమయ్య జిల్లా లోని తంబళ్లపల్లె మల్లయ్య కొండ వద్ద బి కొత్తకోట మండల వాసి అనుమానస్పదస్థితిలో మృతి చెందడం సోమవారం సాయంత్రం వెలుగు చూడటంతో కలకలం రేపుతోంది. చేతులపైన కోసుకున్నట్లు గీతలు కనిపించడం, కాళ్లకు వేసుకున్న చెప్పులు అలాగే ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతుడు బి.కొత్తకోట మండల వాసిగా అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందగానే ఎస్ఐ లోకేష్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి పంచనమా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి దర్యాప్తు చేపట్టారు

## శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు చమర్తి కి ఆహ్వానం,,,



**రాజంపేట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 28** రాజంపేట మండలం భువనగిరి పల్లి లో వెలసిన శ్రీ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కి మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మే 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, 13వ తేదీన కళ్యాణ మహోత్సవం ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ఈ వేడుకలకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలియజేశారు. ఈ సందర్భగా చమర్తి మాట్లాడుతూ తప్పని సరిగా స్వామి వారి వేడుకలకు హాజరవుతానని,రాజంపేట కు మంచి పేరుతో పాటు ఆధ్యాత్మికత వచ్చేలా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య, మల్లెం సుబ్బయ్య, నల్లంశెట్టి రఘుపతి, ముత్యాల తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములకు బహిరంగ వేలం పాట



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండల కేంద్రంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వర స్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాలకు చెందిన భూములకు సోమవారం ఆలయ ఈవో కార్తీక్, ఏఎస్ఐ రామ్ నాయక్ ఆధ్వర్యంలో తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ రెండు ఆలయాలకు సంబంధించిన సుమారు 58 ఎకరాల భూమికి బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో రైతులు భూములకు పాట పాడగా రూ.6,37,500 వచ్చిందన్నారు. గత ఏడాది ఈ దేవాదాయ భూములకు వేలం పాట నిర్వహించగా రూ.5,60,000 వచ్చిందని ఈవో వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రూ.77,500 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఈ మొత్తాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి ఖర్చు పెడతామని ఈవో అన్నారు.పాటలో పోలీసుసిబ్బందిసుదర్శన్,మల్లికార్జున,గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## అర్జీలను వెంటనే పరిష్కరించండి తహసిల్దార్ ఉమారాణి

**కొత్తపలి పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు, రైతుల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ ఉమారాణి సూచించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని మండల స్థాయి ఆయా శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామం నుంచి అయినా రైతులు గాని ప్రజలు గాని సమస్యలు ఉన్నాయని అధికారులకు అర్జీ రూపంలో ఇస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన వినతులపై ఏ అధికారి అయినా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పి జి ఆర్ ఎస్ లో భాగరైతు ఒక రైతు భూమి సర్వే కోసం, ఇద్దరు రైతులు భూముల ఆన్లైన్ సమస్యపై దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వాటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# 30,985 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాం



### రీఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి
### -పిజిఆర్ఎస్ కు 200 దరఖాస్తులు
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28. పల్లె వెలుగు ):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన 32,796 దరఖాస్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులలో ఇప్పటివరకు 30,985 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. రీఓపెన్ అయిన 59 దరఖాస్తులపై ప్రత్యేక ద ృష్టి పెట్టి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 1811 దరఖాస్తులను విఠిన్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక పరిష్కార స్థితిపై కొత్త ట్యాగ్ విధానాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. సమస్యను పూర్తిగా పరిష్కరించి అర్జీదారుడు లబ్ధి పొందినప్పుడు "%జఔఅఓవఅ దీవఅవటఔవం%" అనే టాగ్ ను, ఫిర్యాదును పరిష్కరించలేని సందరాల్లో "%ఝఅ%'% ఎవ ఎశీఅవ%" ను ఎంచుకొని అందుకు తగ్గ కారణాలను తప్పనిసరిగా పేర్కొవాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల అర్జీదారుల అభిప్రాయ సేకరణ వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత



అధికారులకు కలెక్టర్ సూచించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 157మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ, 637 వర్క్ ఫ్రం హెూం డేటా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 24శాతం మంది మాత్రమే మొబైల్ యాప్ వినియోగిస్తున్నారని ఇంటింటికి వెళ్లి మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరి చేత నంబర్ సేవ్ చేయించి హాయ్ అని మెసేజ్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పి4 సర్వే ద్వారా 43,021 బంగారు కుటుంబాలను గుర్తించాం



### -త్వరలో ల్ రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28. పల్లె వెలుగు ):పి4 సర్వే ద్వారా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించేందుకు గాను పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే చేసి రాష్ట్రంలో ఉన్న సంపన్నులను మార్గదర్శులుగా, అత్యంత పేదవారిని బంగారు కుటుంబాలుగా గుర్తించి వారికి అవసరమైన చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 43,021 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్నత స్థాయి వ్యక్తులను గుర్తించి మార్గదర్శులుగా నమోదు చేయాలని మండల తహశీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు కూడా మార్గదర్శి కుటుంబాలను స్ఫూర్తిగా తీసుకొని బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగానే రెడ్ క్రాస్ సంస్థ వారు చెంచు కుటుంబాలను ప్రోత్సాహం ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు.




**బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ప్రారంభం** జిల్లా కేంద్రంలో కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో త్వరలో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో వెయ్యి రూపాయలు చెల్లిస్తే జీవితకాలం సభ్యత్వం ఉంటుందని, 12 వేలు చెల్లించి వైస్ ప్యాట్రాన్ గా, 25 వేలు చెల్లించి ప్యాట్రాన్ గా ఉండే అవకాశం ఉందని, ప్యాట్రాన్, వైస్ ప్యాట్రాన్ కు ప్రెసిడెంట్ చేతుల మీదుగా సర్టిఫికేట్, మిగతా వారికి గవర్నర్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వెయ్యి రూపాయలు, ఆధార్ కార్డు, 2 ఫోటోలు ఇచ్చి శాశ్వత సభ్యత్వం పొందాలన్నారు. సభ్యత్వం పొందిన వారికి అవసరమైనప్పుడు లేదనకుండా బ్లడ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్కాస్ కు సంబంధించి ఒప్పంద ప్రాతిపదికిన సిబ్బందిని నియమించుకోవడానికి అధికారులు నేరుగా ఫైల్ ను జిల్లా ఇంచార్జి మంత్రి పంపుతున్నారని అలా కాకుండా జిల్లా కలెక్టర్ నుండి ఫైల్ పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలకు వెళ్లినప్పుడు ప్రజల నుండి వివిధ రకాల వినతులు ఇవ్వడం జరుగుతుందని వాటిని కూడా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరాలి
### ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి...



మహానంది, ఏప్రిల్ 28 పల్లె వెలుగు వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు.సోమవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని బోయలకుంట్ల మెట్ట ఆర్చి వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుదర్శన వర్మ 57వ వర్ధంతి
## పోరాటాలకుఆదర్శం కావాలి :. సిపిఎం.



పల్లె వెలుగు వెలుగోడు : కామ్రేడ్ సుదర్శన్ వర్మ 57వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్థానిక సుదర్శన వర్మ మరియు మద్దెల నాగిరెడ్డి సమాధులకు పూలమాలవేసి నివాళు లర్పించారు, మరియు యాదాటి నాగేంద్రుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం లెక్చరర్ యాదాటి రవి వారుమాట్లాడుతూ సుదర్శన వర్మ భూస్వామ్య హంతకుల చేతిలో హత్య గావించబడ్డారని వెలుగోడు ప్రాంతంలో దున్నేవాడికే భూమి కావాలని భూస్వాములను ఎదిరించి పేదలకు భూములు పంచిన చరిత్ర వీరికుందని వారన్నారు. వెలుగోడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా జిల్లా పంచాయతీ కమిటీ మెంబర్ గా సుదర్శన వర్మ పేదలకు రైతులకు కష్టజీవులకు సేవలు చేశారని తను నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి జీవితాంతం పనిచేశారు. ప్రజల యొక్క మద్దతు సంపూర?ంగా ఉండడంతో భూస్వామ్య గుండాలు వారి పెత్తనం జరగదని భావించి 1968లో సుదర్శన వర్మను అతి దారుణంగా చంపారు . కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు అండగా ఉన్నంతకాలం పేదలు ఈ దేశంలో ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ ఉంటుందని వ్యక్తులను చంపినంత మాత్రాన కమ్యూనిస్టు పార్టీ అంతం కాదని వారు అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఎల్లాల క ృషు?డు సిఐటియు మండల అధ్యక్షుడు నాగమోహన్ ఎర్ర భాష మదర్ వలి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలి
### పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు పల్లె వెలుగు .....మే 15 నుండి 30 వ తేదీ లోపు పొగాకు కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, ఎ.డి మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు కొనుగోలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలా కాకుండా మంచి ధర ను ఇవ్వాలని సూచించారు..పూర్తిగా పొగాకు పంటను %మీఎ% 15 నుండి 30 వ తారీఖు లోపు కొనుగోలు చేయాలని జేసీ పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. %బాజూరా% (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఓర్వకల్లు లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని %ఊ× జశీఎజూఝఅఎ% ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని %×ుజ, ఊ×, ఋూ,ూశ్రీశ్రీఖఅఎవ, ణవఎఝఅ ఎశీఝఎశీ, ూఖ,ూ్రూ క్ఎ%, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులతో మరొక సమావేశం నిర్వహించి జిల్లాలో పండించిన పొగాకును పూర్తిగా, మంచి ధరలతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలియజేశారు సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

## టిడిపి తోనే బీసీలకు న్యాయం



ఆదోని ప్రతినిధి, ఏప్రిల్ 28, పల్లె వెలుగు : రాష్ట్రంలో ఉన్న బీసీ లందరికీ టిడిపిలోనే సరైన న్యాయం జరుగుతుందని మరోసారి చంద్రబాబు నాయుడు నిరూపించారని నెట్టేకల్ యాదవ సంఘం లీడర్ మహేష్ యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ పోస్టులు భర్తీలో భాగంగా కర్నూలు జిల్లాకు చెందిన యాదవ్ ముద్దుబిడ్డ నాగేశ్వర యాదవ్ కు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గాఎన్నుకోవడంపై మహేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు సరైన న్యాయం జరగాలంటే అది టిడిపి తోనే సాధ్యమని, నమ్ముకున్న నాయకులకు చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన బీసీ నాయకులు కురువ, కురుబ మన్వి దేవేంద్రప్పకు రాష్ట్రస్థాయిలో చైర్మన్ పదవి ఇవ్వడం, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్గా జిల్లాకు చెందిన కప్పట్రాళ్ల బొజ్జమ్మను ఎన్నుకోవడం,అదేవిధంగా జిల్లాలో యాదవులకు కూడా సముచిత స్థానం కల్పించడం చుస్తే చంద్రబాబు నాయుడుకు బీసీలపై ఉన్న ప్రేమ ఎంతుందో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. త్వరలో జరిగే నియోజకవర్గంలో ఉండే నామినేటెడ్ పోస్టుల్లో కూడా యాదవులకు సముచిత స్థానం కల్పించి యాదవుల అభివ ృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ పుట్టినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవుల్లో అత్యధికంగా టిడిపి పార్టీలోనే కొనసాగుతున్నారన్నా విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు.

## ఫారీన్ కంట్రిబ్యూషన్ యాక్ట్ (ఎఫ్ సి ఆర్ఏ) అనుమతులు వెంటనే పునరుద్ధరించాలి





అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 28: మండలంలోని ఉదుగురు, కాచికుంట గ్రామానికి చెందిన మండల నెట్ వర్క్ లీడర్ శంకర్, సిడిసి సభ్యులు ,గ్రామ నెట్ వర్క్ లీడర్లు,సంఘ సభ్యులు మండల కేంద్రంలో ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలి నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ఆఫీస్ ముందు గంట సేపు కూర్చొని, ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ నువెంటనే అనుమతులు పునరుద్ధరించాలని కోరుతూ ధర్నా చేయడం జరిగింది. తరువాత తహసీల్దార్ లక్ష్మీనరసింహ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నారాయణప్ప, ఎం ఆర్ పి ఎస్ తాలూకా అధ్యక్షుడు కెంచప్ప, అమరాపురం టౌన్ అధ్యక్షుడు మూర్తి, వీరాపురం సురేష్, హాలుకూరు కరియప్ప, కాచికుంట సిబిటి రాజప్ప రావడం జరిగింది. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నారాయణప్ప, ఎంఆర్పిఎస్ తాలూకా అధ్యక్షుడు కెంచప్ప, మండలం నెట్ వర్క్ లీడర్ శంకర్, పాత్రికేయుడు కేంకెర సిద్దేశ్వర, గ్రామ నెట్ వర్క్ లీడర్ పుష్పాలత, నాగమణి లు మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు లేకుండా చేయడం వలన మా మండలంలోని 32 గ్రామంలోని కొన్ని లక్షల మంది బడుగుబలహీన వారు అభివ ృద్ధి సంక్షేమానికి నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారు. మల్ల కరువు జిల్లాని కరువు జిల్లాగానే మార్చేకి కుతంత్రం జరుగుతుంది. కాబట్టి ఈ కరువు జిల్లాలో మా అభివ ృద్ధి కోసం ఒక వైపు ప్రభుత్వం తో పాటు సహాయం చేస్తుంది సంస్థ. అందువల్ల మేము అభివ ృద్ధి అవుతున్నాము అందుకే ప్రభుత్వం వారు స్పందించి ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ అనుమతులు ఇవ్వవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పవిత్ర, జ్యోతి, రేఖ, లక్ష్మీదేవి, శాంతమ్మ, శివమ్మ, కరియమ్మ, సాకమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభించిన..ఎంఈఓ.
### పదవ తరగతి మండల టాపర్లకు ఘన సన్మానం.



పల్లె వెలుగు వెలుగోడు: పట్టణంలోని స్థానిక గ్రంథాలయ శాఖ లో గ్రంథాలయ అధికారి సుమలత ఆధ్వర్యంలో నిర్వహించబడిన సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ను సోమవారం మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం కు విద్యార్థులు గ్రంథాలయానికి హాజరై, గ్రంథాలయంలో కథలు చెప్పటం, కథలు చదవటం, పుస్తక సమీక్ష, డ్రాయింగ్, పేపర్ కటింగ్, జీకే, క్యారమ్స్ , చెస్, మొదలుకున్నవి నేర్పించడం జరుగుతుందన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరూ చక్కగా నేర్చుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షల యందు 596 మార్కులు సాధించి వెలుగోడు మండలంలో ప్రథమ స్థానం సాధించిన డి పాల్ పాఠశాల విద్యార్థి జె. సాయిసూార్తీ నీ , 591 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానం లో నిలిచిన వెలుగోడు లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి చరణ్య లకు మేమెంటొ ,శాలువ లతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమం నందు లిటిల్ ఏంజెల్ స్కూల్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ , డా. జాకీర్ , మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం , అమీర్ హంజా , సయ్యద్ ,. గ్రంథాలయ అధికారి సుమలత ,గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి



పెండ్లిమర్రి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 28 పెండ్లిమర్రి మండలం కొత్త గంగిరెడ్డి పల్లెలో బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఎస్ఐ మధుసూదన్ రెడ్డి వారి సిబ్బంది వందకు డయల్ చేసి సమాచారం అందించిన గ్రామస్తులు 16 సంవత్సరాల బాలికకు 26 సంవత్సరాల యువకునికి రెండు రోజుల్లో వివాహం చేస్తున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో అక్కడికి వెళ్లిన ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఇరువైపులా పెద్ద మనుషులను స్టేషన్ వద్దకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఇరువురిపై పెండ్లిమర్రి మండల తాసిల్దారు వద్ద బైండోవర్ చేయడమైనది

## మహానందీశ్వర స్వామివారి నిత్యాన్నదానంకు రూ.లక్ష విరాళం



మహానంది,ఏప్రిల్ 28 పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తురాలు విరాళం అందజేశారు.సోమవారం నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన పోగుల లక్ష్మీదేవి నిత్య అన్నదానానికి రూ.1,00,001 విరాళంగా ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డికి అందజేశారు.విరాళంగా అందజేసిన దాతను ఈవో అభినందించి,శేషవస్త్రంతో సత్కరించి,అన్నదాన బాండు,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో కలెక్టర్ రాజకుమారి దంపతులు పూజలు





మహానంది, ఏప్రిల్ 28 పల్లె వెలుగు - మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకూమారి గణియా దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి రెడ్డి ఆలయ అధికారులు, వేదపండితులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.కలెక్టర్ దంపతులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం ఈవో కలెక్టర్ దంపతులను శేషవస్త్రంతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కిషోర్ వికాసం ప్రత్యేక కార్యక్రమంపై అవగాహన కల్పించండి

**-బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28. పల్లె వెలుగు ):మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ తో కిషోర్ వికాసం ప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి రాజుకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా స్థాయి కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి క ృషి చేయడం ద్వారానే వాటిని పూర్తి స్థాయిలో రూపుమాపే అవకాశం ఉంటుందన్నారు. కిషోర్ వికాస సమ్మర్ క్యాంపు కార్యక్రమం ద్వారా మే 2వ తేది నుండి జూన్ 12వ తేది వరకు 12 రకాల థీమ్స్ లలో ఎంఎస్కె, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, విఓఎలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా 15 సం.ల నుండి 18 సం.ల మధ్య ఉన్న బాలికలతో పాటు వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా జూన్ 4వ తేది నుంచి జూన్ 10వ తేది వరకు గ్రామ పంచాయతీ పరిధిలో కూడా చిల్డ్రన్ గ్రామ సభ నిర్వహించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలన్నారు. వివాహాలను తప్పనిసరిగా రిజిస్టర్ చేయడం ద్వారా బాల్య వివాహాల పరిమితి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థినిలు డ్రాప్ ఔట్స్ అయితే వారిని తిరిగి పాఠశాల/కళాశాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఎపిఎంలు, సూపర్వైజర్లు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఈ నెల30 తేదీ కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్

**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు.**

**కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి**

**డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ**

కర్నూలు పల్లె వెలుగు ....కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణకు పగడ్బందిగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలులో ఈనెల 30 వ తేదీన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా



రెవిన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ సమావేశము నిర్వహించారు. ఈ సందరరేగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదిన నిర్వహించే కామన్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్ పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో 12 సెంటర్లల లో 4584 మంది, ఆదోని లోని 10 సెంటర్లలో 2768 మంది మొత్తం 22 సెంటర్లలో 7352 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. ఈ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవని అన్నారు, ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల్లో కరెంటు అంతరాయం లేకుండా చూడాలని, పోలీసు అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ వారు పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీటి సదుపాయం కలిగించాలని, వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అవసరమైన ప్రథమ చికిత్స కు సంబంధించిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని డిఆర్ఓ సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, పాలిటెక్నిక్ ఎగ్జామినేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఓ శ్రీధర్ , కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఏపీఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించండి





**-కేటాయించిన లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28.పల్లె వెలుగు ):గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు తప్పనిసరిగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాలు నుండి ఉపాధి హామీ లక్ష్యాపై జూమ్ కానారేన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కానారేన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, వెలుగోడు, పగిద్యాల మండలాల్లో తక్కువ వేజ్ రేటు రావడం జరిగిందన్నారు. అదే విధంగా బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో ఉపాధి లక్ష్యాల సాధనలో తక్కువ పురోగతి ఉందన్నారు. ఔకు, నందికొట్కూరు మండలాల్లో ఉపాధి వేతన దారుని సగటు కూలి అధిక శాతం సాధిస్తుంటే... కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాలు తక్కువ రేటు రావడానికి గల కారణాలు ఏంటి అని కలెక్టర్ ప్రశ్నించారు. పనులు హాజరైన ఉపాధి హామీ వేతనదారులకు నమోదు చర్యలు చేపట్టి చెల్లింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యాలపై మూడు నెలలు కష్టపడి చేస్తే మంచి పురోగతి సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఫామ్ ఫాండ్స్ కు సంబంధించి 2500 మంజూరు కాగా 2008 గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. సంజామల, కొత్తపల్లి మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అన్ని ఫార్మ్ పాండ్స్ ను గురువారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల నీటి తొట్లకు సంబంధించి 637 మంజూరు కాగా అందులో 227 మాత్రమే పూర్తి అయ్యాయని కొత్తపల్లి, ఉయ్యాలవాడ, పాములపాడు, దొర్నిపాడు మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల షేడ్స్ సంబంధించి దొర్నిపాడు, సిరివెళ్ల మండలాల్లో కూడా పురోగతి శాతం తక్కువగా ఉందని వాటిలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నీటి తొట్లు, పశువుల నీటి తొట్లు, పశువుల షేడ్స్ పై ద ృష్టి సారిస్తుందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివృద్ధికి సహకరించండి..

# రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించిన మంత్రి టి.జి భరత్**

కర్నూలు పల్లె వెలుగు .....ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను స్థాపించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివ ృద్ధికి పూర్తిగా సహకరించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను.. మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. టమోటా పంటను అధికంగా పండిస్తున్న రాయలసీమ జిల్లాల్లో ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద మొదటి విడత రెండవ విడత మొత్త%శీ% రూ. 9.76 కోట్లు విడుదల చేయాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఆరు నెలల్లోపు మొత్తం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడానికి మిగిలిన గ్రాంట్ మొత్తం రూ. 34.17 కోట్లు విడుదల చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. రాయలసీమ జిల్లాల్లో రైతులు టమోటా పంటను అత్యధికంగా సాగు చేస్తారని కేంద్ర మంత్రికి వివరించారు. టమోటా ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్స్ ఏర్పాటుచేయడం ద్వారా పంట కోత తర్వాత నష్టం జరగకుండా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతానికి ఈ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని చెప్పారు. దేశంలో అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివ ృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 175 పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను అభివ ృద్ధి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు. పీఎంకేఎస్‌వై స్కీమ్స్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలనుకునే వారు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా నేరుగా



అప్లై చేసుకునేలా ఏపీకి వెసులుబాటు కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు. ఇప్పుడున్న ప్రక్రియ పెట్టుబడుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించడానికి ఒక అడ్డంకిగా ఉందన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం అభివ ృద్ధికి ఎంతో దోహదపడే ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందరరేగా తిరుపతి ఐఐటీలో ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద రూ. 2.67 కోట్ల గ్రాంట్‌తో స్థాపించిన ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబందించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



మహానంది ఏప్రిల్ 28 పల్లె వెలుగు :- మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం సందరరేగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు,అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఆశీనులు గావించారు. ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి టిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్



ఆళ్లగడ్డ ప్రతినిధిఏప్రిల్ 28, పల్లె వెలుగు సీఎం సహాయక నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఆళ్లగడ్డ పట్టణం లోని పెద్ద చింతకుంట కు చెందిన మిద్దె ఇస్మాయిల్ కు 1లక్ష 40 వేలు, బాచిపల్లె గ్రామానికి చెందిన దేవమ్మకు 2 లక్షల 75 వేల రూపాయల చెక్కులను అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులకు, సీఎం నారా చంద్రబాబు నాయుడు లకు క ృతజ్ఞతలు తెలిపారు. ఆళ్లగడ్డమండల టిడిపి అధ్యక్షులు శీలం హరికుమార్ రెడ్డి పాల్గొన్నారు

# మే 4 వ తేదీన నీట్ యుజీ పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు పల్లె వెలుగు ......మే 4 వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణ సందరరేగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 వ తేదీన నీట్ పరీక్ష కర్నూలు నగరం లోని 16 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.. పరీక్షకు 4466 విద్యార్థులు హాజరు కానున్నారన్నారు..ఈ పరీక్ష మే 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్ష నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద 2o2 పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..అలాగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల వద్ద 163 %దీచీూా ంవష్ఱశీఅ% విధించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని,తాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సెంటర్ కు 3,4 వీల్ చైర్ ల చొప్పున ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ముందుగా విజిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ప్రశ్నపత్రాలను సేఫ్ కస్టడీ లో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు..నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశించిన విధంగా నీట్ %ఖ+% పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, నోడల్ అధికారి పాయల్ ప్రియదర్శిని, డిఎస్పీ బాబు ప్రసాద్, అదనపు డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు పాల్గొన్నారు..

# ఆళ్లగడ్డ నియోజకవర్గం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందికే జాబ్ మేళా: టిడిపి నేత భార్గవరామ్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 28 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే జాబు మేళ నిర్వహిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకుడు భార్గవరామ్ తెలిపారు. సోమవారం ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్లేస్మెంట్ అధికారి సుబ్బన్న అనంత డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా భార్గవరామును కలిశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో వచ్చేనెల మే 5న 15 కంపెనీలతో 990 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ తెలిపారు. ఆర్ల నాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# పాలిటెక్నిక్ ద్వారా చిన్న వయస్సులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు





**విద్యార్థులు విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి**

**టీజీవీ కళాక్షేత్రంలో విద్య అకాడమి కల్చరల్ అండ్ మోటివేషన్ కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్**

కర్నూలు పల్లె వెలుగు. విద్యార్థులు విద్యతో పాటు విలువలు, సామాజిక సేవ దృక్పథం పెంపొందించుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని టీజీవి కళా క్షేత్రం నందు విద్య అకాడమిలో పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు కల్చరల్ అండ్ మోటివేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. పాలిటెక్నిక్ చదవడం ద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొంది చిన్న వయసులోనే స్థిరపడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య అకాడమి డైరెక్టర్ కె వెంకటేశ్వరమ్మ, రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు, విద్యావేత్తలు డాక్టర్ కెవి సుబ్బా రెడ్డి, జి పుల్లయ్య, డాక్టర్ కొట్టే చెన్నయ్య, కార్తీక్ నాయుడు, రఘు వీర్, బాల రాజు, చింతలపల్లి రామక ృష?, టి గోపీనాథ్, అంచ పెద్దస్వామి, బుర్రా చంద్ర మోహన్, సురేంద్ర బాపూజీ, ముద్దం మధు సుదన రావు, రిటైర్డ్ ఆర్టీవో కోనేటి చంద్రబాబు, ప్రముఖ జర్నలిస్టు వడ్ల శ్రీకాంత్, రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ సాన మద్దిలేటి, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేఖ గౌడ్, రాయలసీమ జోన్ కన్వీనర్ పి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# బకాయి వేతనాల చెల్లింపునకు కృషి చేస్తాం




**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార**

## వేదిక కార్యక్రమానికి 13 అర్జీలు

కర్నూలు పల్లె వెలుగు ... నగరపాలక సంస్థలో పనిచేస్తున్న 24 మంది పారిశుద్ధ్య కార్మికుల ఆరు నెలల వేతనాలు మూడేళ్ల నుండి పెండింగ్లో ఉన్నాయి, వాటిని మంజూరు చేయండి' అంటూ కేఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు వై.వి. రమణ, ఎం.వి. నారాయణల విజ్ఞాపనకు స్పందించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు, వేతనాల చెల్లింపునకు క ృషి చేస్తామని హామీనిచ్చారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కేఎంసిడబ్ల్యూయూ నాయకులు, కార్మికులు కమిషనర్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. రిచ్మండ్ హోమ్స్ నందు పార్కు స్థలాన్ని అభివ ృద్ధి చేయాలని, చిన్నారుల కోసం ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.వి.రామరాజు విన్నవించారు.
2. స్టాంటన్పురం నందు రహదారిను ఆక్రమించి, బోరు, కట్టెల పొయ్యి పెట్టి, మురుగునీరు మురుగు కాలువలో వెళ్ళనీయకుండా అడ్డంకిగా పెట్టారని స్థానికులు మరియమ్మ ఫిర్యాదు చేశారు.
3. వీకర్ సెక్షన్ కాలనీ నందు వీధి దీపాలు వెలగడం లేదని, రాత్రి సమయంలో అటువైపు పోయేందుకు కష్టంగా ఉందని స్థానికులు డి.చిన్న చంద్రయ్య, రాజు, రాములమ్మ తదితరులు విన్నవించారు.

# భక్తి శ్రద్ధలతో పెద్ద చెప్పలి ఎల్లమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాలు

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 28 మండలంలోని చెప్పలమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్దచెప్పలిలో వెలసిన ఎల్లమ్మ తల్లి తిరుణాల సందర్భంగా సోమవారం భక్తిశ్రద్ధ ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ ఛైర్మన్ తోట రవీంద్ర కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో అమ్మవారికి బంగారు చీర బహుకరించారు ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారిని బంగారు చీరతో అలంకరించి భక్తులకు దర్శనాన్ని కొనసాగించారు అమ్మవారిని నాదస్వర వాయిద్య కళాకారుల నడుమ, కోలాట న ృత్య కార్యక్రమాల నడుమ కనుల పండువగా ఊరేగించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు చెప్పలమ్మ తల్లి తిరుణాల సందర్భంగా సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే పుత్త క ృష? చైతన్య రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్ర కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తోట రవీంద్ర ఎమ్మెల్యేను పూలమాలతో శాలవాతో సత్కరించారు అనంతరం అమ్మవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల ఆర్థిక సహకారంతో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తిరుణాల సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించు కున్నారు రాత్రికి ఏర్పాటుచేసిన సత్య హరిచంద్ర పూర్తి నాటకం భక్తులను ఆకట్టుకుంది చెప్పలి ఎల్లమ్మ తిరుణాల మహోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులకు దాతలకు క ృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్ర ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్రను 10వ తరగతి పూర్వ స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా ఇద్దరికీ గాయాలు



సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 28 మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11 పోలీస్ బెటాలియన్ మూడవ గేటు వద్ద సోమవారం ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ద్విచక్ర వాహంలో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి సిద్ధవటం మండలం కమ్మపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఎం సుశాంత్, కల్లూరి కళ్యాణీలు ఇరువురు కడపలోని కళాశాలకు సోమవారం స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంలో ప్రయాణించారు వీరు బాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ మూడవ గేటు వద్దకు రాగానే బెటాలియన్ లో నుంచి ఒక విద్యార్థి సైకిల్ పై బయటికి వచ్చారు సుశాంత్ అతని తప్పించిపోయి అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న అరుగు ను ఢీకొని బోల్తా పడ్డారన్నారు ఈ ప్రమాదంలో సుశాంత్ కు రెండు కాళ్లు విరిగాయి కళ్యాణికి తలకు గాయాలు అయ్యాయని గాయపడ్డ ఇరువురి నీ కడప ప్రైవేటు వైద్యశాలకు తరలించాలని స్థానికులు తెలియజేశారు జరిగిన ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు. లి

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఈరోజు వెల్దండ మండల కేంద్రంలో రైతు వేదిక లో జరిగిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారు పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో అభివ ృద్ధి పథంలో నడుస్తుంది పేదలకు సన్న బియ్యం ఉచిత కరెంటు ఉచిత బస్సు ఆత్మీయ భరోసా రైతు భరోసా రుణమాఫీ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఇవన్నీటిని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గారు నాయకులకు హితబోధ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పి సి బి నెంబర్ బాలాసింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి వెల్దండ తాసిల్దార్ కార్తీక్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆర్ఐ శంకర్ ఎంపీ ఓ లక్ష్మణ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యల పుల్లయ్య భస్నముని శ్రీనివాస్ కేశమల్ల క ృష? రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి

## 10 జిల్లాలకు డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ల నియామకం ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 10 జిల్లాలకు సంబంధించి జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ల నియామకాలను ఖరారు చేశారు.

# చిప్పగిరి లక్ష్మీ నారాయణ దారుణ హత్యకు గురికావడం చాలా బాదకరం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 28, పల్లె వెలుగు ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్యకు గురికావడం చాలా బాదాకారం అని నంద్యాల జిల్లా డీసీసీ లక్ష్మీ నరసింహ, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బరుగొడ్ల హుస్సేన్ భాషా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర సెక్రెటరీ శంసుల్ హక్ లు తెలిపారు. సోమవారం చిప్పగిరి లక్ష్మీ నారాయణ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుప్పంలో రిలే నిరాహార దీక్ష




చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) ఏప్రిల్ 28: ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమవారం కుప్పం డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మునస్వామి, డిపో కార్యదర్శి ఇ. జైపాల్, డిపో సంయుక్త కార్యదర్శి జి మునెప్ప ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ఏ వేలు, జిల్లా ఉపాధ్యక్షులు జంపనూరు శీను, జిల్లా కార్యదర్శి జే వి భాస్కర్, జిల్లా సంయుక్త కార్యదర్శి యాగం రెడ్డి ఈ దీక్షలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... ఆర్టీసీ డిపో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. 1/2019 భద్రత సర్కులర్ ను అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలని పేర్కొన్నారు. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు అందించాలన్నారు. ఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్స్ రిమూవల్స్ ఆపాలని అన్నారు. పారదర్శకమైన బదిలీ పాలసీని అమలు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో వి.మోహన్, జి రహంతుల్లా, కే ఉదయ్ కుమార్, టీ జగ్గయ్య, ఎంసీ శేఖర్, పురుషోత్తం రెడ్డి, జి సురేష్, వైయస్ రెడ్డి, ఎం దొరస్వామి, బి ఎంవి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీమద్ భగవద్గీత అమ ృత ప్రవచనాలు

సిద్దవటం పల్లె వెలుగు ఏప్రిల్ 28 సిద్ధపటం మండలంలోని మాధవరం–1 గ్రామంలో వెలసిన శ్రీ భద్రావతి సమేత భావనారాయణ, శ్రీ కోదండరామ స్వామి వారి సంయుక్త ఆలయాల ఆధ్వర్యంలో శ్రీమద్ భగవద్గీత అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీమద్ భగవద్గీత అవగాహన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు అనంతపురం జిల్లా శాంతానంద ఆశ్రమానికి చెందిన ఆధ్యాత్మిక గురువు గురు సేవానంద స్వామి, సుబ్బరామచంద్రలు ఉదయం శ్రీమద్ భగవద్గీత అమ ృత వచనములు సాయంత్రం మహావిషు? సహస్రనామ పారాయణం వినిపించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవద్గీత పారాయణాన్ని ఆలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం గీతా తాత్పర్య ప్రదీప పుస్తకాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రావతి భావనారాయణ, కోదండరామ స్వామి సంయుక్త దేవాలయ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన...అష్టోత్తర కలిశాభిషేకం

## పురషాన్ మ ృగ యాళీ వాహనంపై ఊరేగిన స్వామి వార్లు



వల్లూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28 వివిధ పూజా కార్యక్రమాలు హోమాలు పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో యధావిధిగా కొనసాగుతున్నాయి సోమవారం 108 కలశాలతో అష్టోత్తర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు నదీ జలాల ను కళాశాలలో నింపి ఆలయంలో చిన్న చిన్న పొరపాట్లు ఏవైనా దోషాలు జరిగింటే వాటి నివారణకు ఈ కలశ పూజలు అర్చక స్వాములు నిర్వహించారు యాగశాల పూజ హోమాలు వైభవంగా సాగుతున్నాయి రాత్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి యాళీవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇచ్చారు శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి ఉత్సవమూర్తులతో పురషాన్ మ ృగ వాహన సేవ నిర్వహించారు ప్రతిరోజు ఒక్కో విశేష అలంకరణలతో స్వామి వార్లుఘనంగా పూజలు అందుకుంటున్నారు పుష్పగిరి పుణ్యక్షేత్రం విద్యుత్తు కాంతులతో విరాజిల్లుతూ బ్రహ్మోత్సవాలసందడి కొనసాగుతోంది..

# ఆలయ ముఖ ద్వారా ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వానం

వెల్దండ మండలంలోని శ్రీ గుండాల అంబలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభోత్సవానికి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆలయ నిర్వాహకులు సోమవారం ఆహ్వానించారు నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలో గుండాల అంబా లింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారా ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆలయ నిర్వాహకులు సోమవారం ఆహ్వానించారు. అదేవిధంగా ఎంపీ మల్లు రవి పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్ సింగ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ కుమార్లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖద్వారా నిర్మాణ దాత రామస్వామి గౌడ్, అర్చకులు సంతోష్, శివకుమార్, సురేష్ తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ గారిని విమర్శించే స్థాయి మంత్రి సీతక్క కు లేదు..

## ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు.

## బడే నాగజ్యోతి .

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్.

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 పల్లె వెలుగు** రజితోత్సవ సభ చూసి మంత్రులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు.. కెసిఆర్ గారి స్పీచ్ లో పసలేనప్పుడు మీకెందుకు ఉలిక్కిపాటు మంత్రి సీతక్క గారు సీతక్కనువ్వు ఏమి అభివ ృద్ధి చేశావో నియోజకవర్గ ప్రజలకు తెలుసు ఈరోజు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి%ఱ% మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ నిన్న జరిగిన కేసీఆర్ గారి స్పీచ్ లో పసలేనప్పుడు ఉలికిపాటు ఎందుకు సీతక్క పసలేనిది కేసీఆర్ గారి స్పీచ్ లో కాదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పస లేదు. రైతు రుణమాఫీ ఏమైంది, రైతు బంధువు ఏమైంది, మహిళలకు 2500 రూపాయలు ఏమైనాయి మంత్రి సీతక్క గారు. ఇవేం గుర్తుకు లేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఫ్రీ బస్ పథకానికి వ్యతిరేకం కాదు. నీవు సానుభూతి రాజకీయాలు చేయకు. ఫ్రీ బస్ పథకం అమలులో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడుతుందే తప్ప, మరొకటి కాదు.. అధికారంలోకి వచ్చాక సీతక్క పెద్ద పెద్ద కార్ల కాన్వాయ్ లో ప్రయాణిస్తే ఏం తెలుస్తది మహిళల సమస్యల గురించి ఎప్పుడైనా మాట్లాడినవా? లేదా చర్చించావా. ములుగు నియోజకవర్గంలో మేము పనులు చేస్తే మీరు శంకుస్థాపనలు చేయడం తప్ప మీరు చేసింది ఏమి లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ %ఱ%మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి . తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రరమణయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, మెర్గు సంతోష్, ఇరుప విజయ, పుర్రి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి సభ గ్రాండ్ సక్సెస్

## ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 28(పల్లె వెలుగు )** ఎల్కతుర్తిలో జరిగిన సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని,విజయవంతంగా ముగిసిందని %దీ=ూ% పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హర్షం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ రజతోత్సం సందరరేగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు అంచనాలకు మించి జనం తరలి రావడంతో దిగ్విజయమైందని ఆయన చెప్పారు..

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..

బిఆర్ఎస్ రజతోత్సవ సభ పార్టీ నాయకులు, కార్యకర్తలు కు స్ట్రాంగ్ కామ్ బ్యాక్ ఇస్తుందన్నడానికి నిదర్శనమన్నారు..మహానేత కేసీఆర్ సూార్తిదాయక,ఉత్తేజిత ప్రసంగాన్ని విని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తప్పుడు విధానాలను అన్ని వర్గాల ప్రజలు నిరసిస్తున్నారని వివరించారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేసి,ములుగు నియోజకవర్గం నుంచి భారీగా సభకు హాజరైన ఉద్యమకారులకు,నాయకులకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ అలాగే ఈరోజు ఉదయం అందరూ క్షేమంగా గ్రామాలకు చేరుకున్నందుకు అభినందనలు తెలిపారు.....



# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి.



## అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 28( పల్లె వెలుగు** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివ ృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ ృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.



## ప్రజావాణికి 53 దరఖాస్తులు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 28( పల్లె వెలుగు )**

పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.

ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గ ృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ రోజు నుండి ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలు"



వెల్దండ మండలం గుండాల గ్రామంలోని ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలు ఏప్రిల్ 29 నుండి ప్రారంభం అవుతుందని ఏకలవ్య ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు ఏప్రిల్ 26న విడుదలయ్యాయని మరియు విద్యార్థులు ఫలితాలను %న్త్రవఎతీం% వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చని చెప్పారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను పాఠశాల నోటీస్ బోర్డుపై కూడా ప్రదర్శించారు.

ప్రవేశ ప్రక్రియ ఏప్రిల్ 29 నుండి మే 9, 2025 వరకు జరుగుతుంది.

అదనంగా, ర్యాంక్ కార్డు, పుట్టినతేది ధ్రువీకరణ పత్రం బదిలీ సర్టిఫికేట్ స్టడి సర్టిఫికెట్ ఆధార్, కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని అవసరమైన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సిందిగా సూచించారు. అసంపూర? పత్రాలకు ప్రాతినిధ్య పత్రాలు అంగీకరించబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు.

# వ్యవసాయ శాఖ కబంధ హస్తాల నుంచి ఉద్యాన శాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 28 .పల్లె వెలుగు ):**వ్యవసాయ శాఖ కబంధ హస్తల నుంచి ఉద్యానశాఖను కాపాడాలని గ్రామ ఉద్యాన సహాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని, కార్యాచరణంలో బాగంగా సోమవారం నిరసన తెలియజేస్తూ జిల్లాలోని గ్రామ ఉద్యాన సహాయకులు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజుకు వినతి పత్రం అందుచేశారు. వ్యవసాయ శాఖ సామాజిక మాధ్యమాల నుంచి వైదొలగడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ జేఏసీ సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడుతూ పేరుకు తాము ఉద్యాన సహాయకులమైనప్పటికీ తమపై పెత్తనమంతా వ్యవసాయ శాఖ అధికారులేదనన్నారు. తమకు వ్యవసాయ శాఖ పనులను అప్పగించడంతో ఉద్యాన రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నామని తెలిపారు. ఆరేళ్లుగా ఎటువంటి పదోన్నతులు, బదిలీలు లేవని, అధిక ఒత్తిడికి గురవుతూ ఉద్యాన సహాయకుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ప్రభుత్వనికి తమ గోడును వినపించుకున్నామన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉద్యాన సహాయకులను మాత ృశాఖలో విలీనం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

# రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు




**మడకశిర/అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 28**: ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మడకశిర డిపోలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నిరాహార దీక్షలో మొదటి రోజు ఎన్ఎంయుఏ డిపో కమిటీ అధ్యక్షుడు ముద్దప్ప, సహకార్య దర్శి జయసింహ మరియు సభ్యుడు నాగరాజు కూర్చున్నారు. వీరికి మద్దతుగా అనేకమంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారం కోసం గత రెండు నెలలుగా పోరాటం చేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు 28, 29 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వారు మాట్లాడుతూ డిమాండ్లు ఉద్యోగుల భద్రతా సర్క్యులర్ 1/2019 ను వెంటనే అమలు చేయాలి, అక్రమ సస్పెండ్లు అక్రమ రిమూవల్సు వెంటనే ఆపాలి, గత నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి, గ్యారేజ్ ఉద్యోగుల అపరిష్క ృత సమస్యలు వెంటనే పరిష్కరించాలి. మహిళా ఉద్యోగులకు గవర్నమెంట్ జీవో ప్రకారం చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలి, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి, సిక్ లీవులకు పూర్తి జీతం చెల్లించాలి, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనాలి, 114 జీవోలో పొందుపరచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 నుంచి 400 కు పెంచాలి, ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్స్ట్రెన్త్ అమలు చేయాలి, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలు కేటాయించాలి, పారదర్శకమైన ట్రాన్స్ఫార్ పాలసీని అమలు చేయాలి, డబల్ డ్యూటీ అమౌంట్ ని పెంచాలి, రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణానికి అనుమతివ్వాలి.

# ఆర్టీసీ డిపో వద్ద రిలే నిరాహార దీక్ష

**కదిరి సత్యసాయి జిల్లా ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి**

కదిరి పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపో వద్ద కదిరి డిపో కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహారదీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ 1/19 సర్క్యులర్ ను వెంటేనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారగాని ప్రైవేట్, ఎలక్ట్రిక్ బస్సులు సంస్థ ద్వారా గాని నడపాలని కోరారు. వయో పరిమితి లేకుండా పిల్లల సంరక్షణ సెలవులు స్త్రీలు అందరికి మంజూరు చేయలన్నారు. కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్ జాయింట్ కన్వీనర్ గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 27 .పల్లె వెలుగు ):**ఇండియన్ మెడికల్ పార్లమెంటేరియన్స్ ఫోరమ్ (%×వీూఖీ%) జాయింట్ కన్వీనర్ గా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని భారత ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఇండియన్ మెడికల్ పార్లమెంటరియన్స్ ఫోరమ్ చైరఫర్సన్ జగత్ ప్రకాష్ నడ్డా ( జె పి నడ్డా) ఓ ప్రకటన ద్వారా తెలిపారు. గౌరవప్రదమైన పార్లమెంట్ సభ్యులకు భారతదేశంలో ప్రజారోగ్య సమస్యలను పరిష్కరించడంలో అచంచలమైన అంకితభావం, విశేషమైన సహకారాన్ని అందించినందుకు హ ృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. 2006లో ప్రారంభమైనప్పటి నుండి, %×వీూఖీ% మన దేశం యొక్క ఆరోగ్య సంరక్షణ ల్యాండ్‌స్కేప్‌లో కీలకమైన శక్తిగా ఉదవేంచిందని, శాసన ప్రక్రియలో వైద్య నైపుణ్యాన్ని సజావుగా ఏకీక ృతం చేసిందని. అందరికీ ఆరోగ్యం కోసం %×వీూఖీ% ఒక స్థిరమైన న్యాయవాది. పార్లమెంటు ఉభయ సభలకు చెందిన వైద్య నిపుణులతో కూడిన ఫోరమ్ యొక్క ప్రత్యేక కూర్పు, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలపై ప్రజలకు, పార్లమెంటుకు మధ్య ఉన్న అంతరాన్ని సమర్ధవంతంగా తగ్గించడానికి వీలు కల్పిస్తుందన్నారు. మన పౌరుల అవసరాలు, ఆందోళనలు ప్రజారోగ్య విధానాలలో తగినంతగా ప్రతిబింబించేలా చేయడంలో ఈ పాత్ర కీలకమని,సార్వత్రిక ఆరోగ్య కవరేజీని ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అసమానతలను పరిష్కరించడం, పాలనను మెరుగుపరచడం కోసం %×వీూఖీ% యొక్క తిరుగులేని నిబద్ధత అభినందనీయమన్నారు. సభ్యుల సామూహిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, ఫోరమ్ ఆరోగ్య ఫలితాలలో అసమానతలను తగ్గించడానికి దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండే సమానమైన ఆరోగ్య సంరక్షణ సేవలను నిర్ధారించడానికి స్థిరంగా క ృషి చేసిందని, లో ఇటీవలి నాయకత్వ పరివర్తన, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ అనిల్ బోండే చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడాన్ని గమనించడానికి నేను ప్రత్యేకంగా సంతోషిస్తున్నానన్నారు. డాక్టర్ బోండే అంకితభావం ఫోరమ్ కార్యకలాపాలలో చురుకైన ప్రమేయం అతన్ని %×వీూఖీ% మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఆదర్శవంతమైన నాయకుడిగా చేసిందని. ఆయన మార్గదర్శకత్వంలో, మన దేశానికి ప్రయోజనం చేకూర్చే ఆరోగ్య విధానాలు, చట్టాలను రూపొందించడంలో %×వీూఖీ% కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె పి నడ్డా అన్నారు. %×వీూఖీ% యొక్క అన్ని కార్యక్రమాలకు నా క్రియాశీల మద్దతు ఇస్తున్నానని. అందరం కలిసి, ఆరోగ్యకరమైన మరింత సమానమైన భారతదేశం కోసం పని చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గా నాకు అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు.



# బ్రహ్మమానస పుత్రుడు నారదుడు



**మంత్రాలయం ఏప్రిల్28 పల్లె వెలుగు (ప్రతి నిధి)** సూతమహర్షి శౌనకాది మహర్షులనుద్దేశించి ఇట్లు పలికెను. మహర్షులారా! వినుడు రాజర్షియగు అంబరీషుడు బ్రహ్మ మానసపుత్రుడగు నారదుని జూచి నమస్కరించి మహర్షీ! మీరు అన్ని మాసముల మహత్త్వమును వివరించిరి. అన్ని మాసముల యందును వైశాఖ మాసము మిక్కిలి ఉత్తమమైనది. శ్రీమహా విషు?వునకు మిక్కిలి ప్రీతి పాత్రమైనదని చెప్పినారు. వైశాఖమాసము శ్రీమహా విషు?వునకు ఇష్టమగుటకు కారణమేమి? ఈమాసమునందు విషు? ప్రియములైన ధర్మములేవి? మానవు లాచరింవలసిన దానములను, వాని ఫలములను వివరింప గోరుచున్నాను. పూజ, దానము మున్నగు వానిని యే దైవము నుద్దేశించి చేయవలయును? వాని ఫలమెట్టిది? పూజాద్రవ్యము లెట్టివి? మున్నగు విషయములను దయయుంచి వివరింప గోరుచున్నానని సవినయంగా ప్రశ్నించెను. నారదుడనేను రాజర్షీ అంబరీషా! వినుమని యిట్లు పలికెను. పూర్వమొకప్పుడు నేను బ్రహ్మను మాసముల మహిమను మాస ధర్మంలను వివరింప గోరితిని. బ్రహ్మయు నారదా శ్రీమహావిషు?వు లక్ష్మీదేవికి మాసధర్మములను చెప్పుచుండగ వింటిని. నీకిప్పుడు శ్రీమహావిషు?వు లక్ష్మీదేవికి చెప్పిన విషయంనే చెప్పుదును. మాసములు అన్నిటిలోను కార్తీకము, మాఘం, వైశాఖం. ఉత్తమములు. పైమూడు మాసములలో వైశాఖ మాసము మిక్కిలి ఉత్తమం. వైశాఖము ప్రాణులకు తల్లివలె సదా సర్వాభీష్టములను కలిగించును. ఈమాసమందు ఆచరించిన స్నానము, పూజ, దానము మున్నగునవి పాపములు అన్నిటిని నశింపజేయును. ఈమాసమున చేసిన స్నాన, పూజా, జప, దానాదులను దేవతలు సైతము తలవంచి గౌరవింతురు. విద్యలలో వేదవిద్యవలె, మంత్రములలో ఓంకారమువలె, వ ృక్షములలో దివ్యవ ృక్షమైన కల్పవ ృక్షము వలె, ధేనువులలో కామధేనువుగా సర్వ సర్పములలో శేషునివలె, పక్షులలో గరుత్మంతునివలె, దేవతలలో శ్రీమహావిషు?వు వలె, చతుర్వర?ములలో బ్రాహ్మణునివలె యిష్టమైన వానిలో ప్రాణమువలె, సౌహార్దములు కలవారిలో భార్యవలె, నదులలో గంగానది వలె, కాంతి కలవారిలో సూర్యుని వలె, ఆయుధములలో చక్రమువలె, ధాతువులలో సువర?మువలె, విషు?భక్తులలో రుద్రునివలె, రత్నములలో కౌస్తుభమువలె, ధర్మహేతువులగు మాసంలలో వైశాఖమాసం ఉత్తమమైనది విషు?ప్రియ మగుటచేతనే వైశాఖ మాసమును మాధవమాసమనిఅందురు. విషు?ప్రీతిని కలిగించు మాసములలో వైశాఖ మాసమునకు సాటి అయినదిలేదు. సూర్యుడు మేషరాశియందుండగా వైశాఖమున సూర్యోదయ మునకు ముందుగ నదీ తటాకాదులలో స్నానం ఆచరించినచో శ్రీమహావిషు?వు లక్ష్మీదేవితో గలసి అతిప్రీతితో వానిని ఉద్ధరింపనెంచును. ప్రాణులు అన్నమును తిని సంతోషమునందినట్లు శ్రీమహావిషు?వు వైశాఖ స్నానమాచరించిన వారి విషయమున సంప్రీతుడు అగుచున్నాడు. అట్లు వైశాఖ స్నానం ఆచరించిన వారికి అన్ని వరముల నీయ సిద్ధమై యున్నాడు. వైశాఖమాసమున ఒకసారి మాత్రమే స్నానంను, పూజను చేసినను, పాప విముక్తుడై విషు?లోకమును చేరుచున్నాడు. వైశాఖమున వారము రోజులు స్నానాధికమును చేసినను ఈ మాత్రమునకే శ్రీహరి అనుగ్రహ బలమున, కొన్నివేల అశ్వమేధ యాగాలను చేసినచో వచ్చునంతటి పుణ్యం అందును. స్నానము చేయు శక్తి లేక, స్నాన సంకల్పము ద ృఢముగా ఉన్నచో అతడు నూరు అశ్వమేధయాగములు చేసినంత పుణ్యము నందును. సూర్యుడు మేషరాశిలోనుండగా వైశాఖస్నానము నది ఏరులో చేయవలెనని సంకల్పించిన వాడై అశక్తుడై యున్నను, కొంతదూరమైనను యింటి నుండి ప్రయాణమైన వాడు వైశాఖమున నదీ స్నాన సంకల్పము ద ృఢముగ ఉన్నచో విషు? సాయుజ్యము నందును. అంబరీష మహారాజా సర్వలోకముల యందున్న తీర్థ దేవతలు బాహ్యప్రదేశంనున్న జలము నదియైనను, తటాక మైనను, సెలయేరైనను, అందుచేరియుండును. జీవి చేసిన సర్వపాపములను, జీవి అట్టిజలమున పవిత్ర స్నానం ఆచరించు వరకును, యముని యాజ్ఞననుసరించి జీవి సూక్ష్మ శరీరమును అనుసరించి రొద చేయుచూ ఉండును. జీవి వైశాఖమున అట్టి బాహ్య ప్రదేశమున నున్న జలమున స్నానంఆచరింపగనే ఆజలమునధిష్టించి యున్న సర్వతీర్థ దేవతల శక్తి వలన ఆజీవి చేసిన సర్వపాపములు హరించును. సర్వతీర్థదేవతలు సూర్యోదయం మొదలుకొని ఆరుఘడియల వరకు బాహ్య ప్రదేశమునందున్న ఆనదీ జలము నాశ్రయించి యుండును. ఆజలమున తామున్న సమయమున స్నానమాచరించిన వారికి హితమును కలిగింతురు. చేయనివారిని శాపాదులచే నశింపచేయుదురు. వారు శ్రీ మహావిషు?వు ఆజ్ఞననుసరించి యిట్లు చేయుదురు. సూర్యోదయమైన ఆరు ఘడియల తరువాత తీర్థదేవతలు తమతమ స్థానములకు పోవుదురు. మరల సూర్యోదయమునకు ముందుగా బాహ్య ప్రదేశమందున్న జలము నావహించి స్నానమాడిన వారి పాపముల నశింప జేయుచుందురు.

# గ్రూప్-1 పిటిషనర్లకు తెలంగాణ హైకోర్టు రూ. 20,000 చొప్పున జరిమానా

**తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేశారన్న హైకోర్టు**

**మెయిన్స్ మూల్యాంకనంలో అవకతవకలంటూ 19 మంది పిటిషన్**

**కోర్టును తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం**

**పిటిషనర్లపై చట్టపరమైన చర్యలకు ఆదేశం**



టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంపై పిటిషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తప్పుడు అఫిడవిట్లు సమర్పించి కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ 19 మంది పిటిషనర్లకు రూ. 20,000 జరిమానా విధించింది. అంతేకాకుండా, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ మొత్తం 19 మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తమకు జారీ చేసిన మార్కుల మెమోలకు, వెబ్‌సైట్‌లో పొందుపరిచిన మార్కులకు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. పారదర్శకంగా రీవాల్యుయేషన్ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా, పిటిషనర్లు సమర్పించిన ప్రమాణ పత్రాలు తప్పులతడకగా ఉన్నాయని, వారు వాస్తవాలను దాచిపెట్టారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టు ద ృష్టికి తీసుకెళ్లారు. టీజీపీఎస్సీ న్యాయవాది వాదనలు, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, అభ్యర్థులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేశారని నిర్ధారించింది. వాస్తవాలను దాచిపెట్టి న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో, ప్రతి పిటిషనర్‌కు రూ. 20,000 చొప్పున జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, తప్పుడు ప్రమాణ పత్రాలు సమర్పించినందుకు గాను వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను హైకోర్టు ఆదేశించింది.

## ఆలయ భూములకు బహిరంగ వేలం పాట..



**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో వెలసిన శ్రీ శ్రీ చెన్నకేశవస్వామి ఆలయకి సంబంధించిన భూములను గత సంవత్సరంలో నిర్వహించిన వేలంపాట 19500 రూపాయలను గతంలో నిర్వహించారు. భూములను 27/04/25 తేదీన వేలంపాట నిర్వహించగా 40,500 రూపాయలకు వేలంపాట ద్వారా నిర్వహించడం జరిగింది, గత సంవత్సరం కంటే ఈ వేలం పాటలో దాదాపు 21000 ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి రామలింగారెడ్డి, ఆలయ పర్యవేక్షణ అధికారి మూల సాగరం, సమక్షంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గడివేముల గ్రామ టిడిపి యువ నాయకులు దేశం నరేంద్ర నాథ్ రెడ్డి, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి, సి నాగిరెడ్డి, డి.రమణారెడ్డి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కెంకెర గ్రామంలో ఘనంగా గౌర చంద్రమ్మ జలది ఉత్సవం



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 28: ఏప్రిల్ 28:** సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల పరిధిలోని కెంకెర గ్రామంలో వెలసిన గౌర చంద్రమ్మకు వడ్డేర కులస్తులు వడ్డీ బంగారి హనుమంతరాయప్ప మరియు రవి చంద్ర ల వారి కుటుంబ గుంపు వారి ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం ఉదయం జరది ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పుర వీధులగుండ డప్పు వాయిద్యాలతో ఊరేగింపు గా గ్రామ పొలిమేరులోని తమ పొలంలోని వంక వద్దకు తీసుకువెళ్లి అక్కడ కూర్చోపెట్టి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేకాలు చేసి చదివింపుగా దేవాలయం చేరుకున్నారు. అక్కడ పూజలు నిర్వహించి వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలను వినియోగించారు. మంగళవారం హారతుల ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి భక్తాదులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు గాయం

**జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయం**

**సోషల్ మీడియా వేదికగా స్వయంగా వెల్లడించిన కేటీఆర్**

**వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నట్లు వెల్లడి**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వల్పంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. రోజూవారీ వ్యాయామంలో భాగంగా జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా తాను గాయపడినట్లు కేటీఆర్ తెలిపారు. దీంతో వైద్యులను సంప్రదించగా, వారు కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నానని కేటీఆర్ తన పోస్టులో వివరించారు. గాయం నుంచి త్వరగా కోలుకొని, వీలైనంత త్వరగా తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం



**తిరుపతి, ఏప్రిల్ 28:** తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చంద్రగిరి నియోజకవర్గంపాకాల మండలం నేంద్రకుంట సమీపంలోని కోనప్ప రెడ్డి పల్లి ఓ కారు అదుపు తప్పి కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మ ృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తమిళనాడుకు చెందిన ఏడుగురు భక్తులు కారులో తిరుమలకు బయలుదేరారు. అయితే పాకాల వద్ద కారు ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీట్టింది. ఆపై కంటైనర్ కిందకు కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఘటనా స్థలంలోనే తమిళనాడుకు చెందిన ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఓ వ ృద్ధురాలు, చిన్నారి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇద్దరికి స్థానిక ఆస్పత్రిలో చికిత్స జరుగుతోంది. కారు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఉన్నవారిని రక్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కారు పూర్తిగా కంటైనర్ కిందకు వెళ్లిపోవడంతో వెంటనే దాన్ని బయటకు తీశారు. కానీ అప్పటికే కారులో ఉన్నవారు చనిపోయినట్లు ధ ృవీకరించారు. అలాగే పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాద స్థలిని పరిశీలిస్తున్నారు. ఇంతటి ఘోర ప్రమాదాన్ని చూసి చుట్టుపక్కల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మ ృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు, ఒక బాలుడు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ గీతమ్మ, బాలుడు క్రీస్విన్‌లకు రుయాలో ప్రథమ చికిత్స చేశారు. అనంతరంక్షతగ్రాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశంతో హుటాహుటిన వారిని స్విమ్స్‌కు తరలించేలా కలెక్టర్ వేంకటేశ్వర్ చర్యలు తీసుకున్నారు.

# మార్చి నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి



**మచిలీపట్నం, ఏప్రిల్ 28:** 2026, మార్చి నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి..ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితిని వరుసగా రెండో సారి పొడిగించామని ఆయన తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పరిశీలించారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ హార్బర్ పనులు దాదాపు 57 శాతం పూర్తయ్యాయని వివరించారు. కానీ కొన్ని కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.3500 కోట్లతో ఈ తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ హార్బర్ పూర్తయిన అనంతరం ఈ ప్రాంతాన్ని టూరిజం హాబ్ తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని స్పష్టం చేశారు. ఆ క్రమంలోనే పోర్టులు,ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై తాము ప్రతీ నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు. ఇక సీ మౌత్ సమస్యను టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం.. అది మరో 45 రోజుల్లో వస్తోందన్నారు. ఆది వచ్చిన తర్వాత సీ మౌత్‌ను సైతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన సందరరేగా ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,బిసి జనార్ధన రెడ్డి,వాసంశెట్టి సుభాష్‌తోపాటు జిల్లాలకు చెందని ఎమ్మెల్యేల సమీక్ష నిర్వహించారు.

# దేవస్థానం భద్రతా సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





**(శ్రీశైలం ఏప్రిల్ 28 పల్లె వెలుగు )** దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి (28.04.2025) నుంచి మూడు రోజులపాటు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. చంద్రవతికల్యాణమండపంలో ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆలయ భద్రతా విధుల పట్ల సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు జిల్లా పోలీస్ శాఖ వారిని శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసినదిగా దేవస్థానం కోరడం జరిగింది. తదనుగుణంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్. రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ప్రసాదరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ మంజునాథ్ తదితర పోలీస్ సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమములో భద్రతా చర్యలకు సంబంధించిన అంశాలను సిబ్బందికి తెలియచెబుతున్నారు. ఈ సందరరేగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీశైలక్షేత్రాన్ని ప్రతీరోజు వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించడం జరుగుతోందన్నారు. అందుకే క్షేత్ర భద్రత అనేది ఎంతో ప్రాముఖ్యత గల అంశామన్నారు.

ఈ కారణంగా భద్రతా సిబ్బంది విధినిర్వహణ భగవంతునిసేవగా భావించాలన్నారు. విధినిర్వహణ సమయంలో పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు. భద్రతా సిబ్బంది తమ విధినిర్వహణకు మానవత్వాన్ని కూడా జోడించాలన్నారు. అప్పుడే క్షేత్రాన్ని సందర్శించే భక్తులు సంతృప్తికరమైన సేవలు పొందగలరన్నారు. ముఖ్యంగా క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడిని అతిథిగా భావించాలన్నారు. సిబ్బంది వారికి నిర్దేశించిన ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు భక్తులతో పూర్తి మర్యాదగా మెలగాలన్నారు. ముఖ్యంగా విధులలో ఉన్న భద్రతా సిబ్బంది భక్తులు అడిగే సాధారణ సమాచారాన్ని కూడా అందించాలన్నారు. అదేవిధంగా భద్రతా చర్యలతో పాటు క్షేత్ర పవిత్రతను కాపాడే భద్రత కూడా భద్రతా సిబ్బందిపై ఉంటుందన్నారు.

టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించేటప్పుడు ఎంతో పకద్బందీగా తనిఖీలు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఆలయంలో దర్శన క్యూలైన్ల నిర్వహణ, రద్దీక్రమబద్ధీకరణ, వాహన రాకపోకల క్రమబద్ధీకరణ, వాహన పార్కింగ్ ప్రదేశాలు మొదలైనచోట్ల అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.





## మానవ సేవయే మాధవ సేవ అంటూ అనుక్షణం ప్రజల్లో నిలిచే నాయకుడు పిట్టల నాగరాజు

## మైనంపల్లి హనుమంతన్న మరియు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ ఆదేశాల మేరకు



**మల్కాజిగిరి పల్లె వెలుగు 28:** సాయినాథపురంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంభానికి చెందిన వజ్రమ్మపోచయ్యల కన్నకూతురు రవళి అనే అమ్మాయికి మేనమామనై నా వొంతుగా రేపు మే (1) 2025న జరగనున్న పెళ్లి నిమిత్తం పెళ్లికానుకగా మైనంపల్లి హనుమంతన్న చేతులమీదుగా పుస్తెమెట్టలు మరియు పట్టుచీర ఇవ్వడం జరిగింది... ఒక పెళ్లికి అతిముఖ్యమైనవాటిలో ఒకటైనటువంటివి పుస్తెమెట్టలు అలాంటివాటిని ఐదు కుట్టుంభాళకిచ్చే అద ృష్టాన్ని ఆ దేవా దేవుడు నాకు కలిగించినందుకు సదా ఆయనకు క ృతజ్ఞతుడైవుంటాను... మైనంపల్లి హనుమంతన్న అడుగుజాడల్లో నడుస్తున్న నాపై మరియు ప్రతి నిరుపేద కుటుంభానికి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాను.... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కలెక్టర్ గా సచిన్ రహార్ బాధ్యతలు

**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 28 పల్లె వెలుగు దినపత్రిక ప్రతినిధి** అనంతపురం జిల్లా నూతన అసిస్టెంట్ కలెక్టర్ గా రాజస్థాన్ కు చెందిన 2024 ఐఏఎస్ బ్యాచ్ సచిన్ రహర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నూతన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ కు శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం పలువురు కలెక్టరేట్ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.




## చిప్పగిరి లక్ష్మీనారాయణ ని చంపిన ముద్దాయిలను 72 గంటల్లో అరెస్టు చేయాలని,, జై భీమ్ ఎమ్మార్పీఎస్ డిమాండ్




**ఆలూరు పల్లె వెలుగు ఏప్రిల్ 28** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలంలో చిప్పగిరి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ఇంచార్జి ప్రత్యర్థులు, కిరాయి రౌడీలు కాపుకాసి, ట్రిప్పర్ తో ఢీ కొట్టి విచక్షణ రహితంగా హత్య చేయడం జరిగినది. ఈ దినమున చిప్పగిరిలో లక్ష్మీనారాయణ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందరరేగా జై భీమ్ ఎంఆర్పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ చిప్పగిరి లక్ష్మీనారాయణను చంపిన కిరాయి ముద్దాయిలను, ప్రత్యర్థులను, మరియు పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్యను 72 గంటల్లో అరెస్టు చేసే రిమాండ్ కు తరలించి, బాధిత కుటుంబాలకు 5 ఎకరాల పొలము, 50 లక్షలు, రెండు ప్రభుత్వ ఉద్యోగాలు, 5 సెంట్లు ఇళ్ల స్థలాన్ని కట్టించి ఇవ్వాలని మాట్లాడి, రోజు రోజుకు కర్నూలు జిల్లాలోని దళిత గిరిజనుల పైన హత్యలను దాడులను కుల వివక్షత అంటరానితనాలను ఆపడంలో కర్నూలు జిల్లా ఎస్పీ విఫలమైతున్నారని దుయ్యబట్టి, రాబోయే రోజుల్లో చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి అండదండగా ఉంటామని మాట్లాడి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య, జై భీమ్ఆర్పిఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమల మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ మణికుమార్ మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ఆర్పిఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్నపోతప్ప మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మాదాసు రాజబాబు మాదిగ, జై భీమ్ఆర్పిఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల నాయకులు సుధాకర్ రాజశేఖర్ రాజశేఖర్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు సత్యానందం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు పరంపరపొగ సురేష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆలూరు నియోజకవర్గం రాజు, రవి, చిప్పగిరి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిప్పగిరి లక్ష్మీనారాయణ పాడే మోసిన

## జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ



**ఎమ్మిగనూర్ పల్లె వెలుగు ఏప్రిల్ 28** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం చిప్పగిరి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణను అతికిరాతకంగా కిరాయి రౌడీలు చంపితే నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పగిరికి భారీ ఎత్తున వెళ్లి ఆయన ఆత్మకు శాంతి కలిగేలాగా బుజ్జి బాబు హనుమన్న మనీ సంఘీభావం తెలిపారు



## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న విద్యార్థికి ఘన సన్మానం: తాసిల్దార్ లక్ష్మీనరసింహ



**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 28:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు మండల కన్వీనర్ గణేష్ మరియు తాసిల్దార్ లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానం దక్కించుకున్న స్థానిక అమరాపురం గ్రామానికి చెందిన మడకశిర డిపో లో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనిత మంజునాథ్ ల కుమారుడు వికాస్ రెడ్డిని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న సంగతి తెలిసిందే, ఈ విషయమై తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థి వికాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి నుంచి ప్రశంస పత్రాన్ని అందుకొని అమరాపురం మండలానికి మంచి పేరు తీసుకు వచ్చారని విద్యార్థిని కొనియాడారు. ఇలానే ముందు ముందు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, ఏఎస్ఐ రామాంజనేయులు, డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పే స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ లింగరాజు, గురు సిద్ధప్ప, డీలర్ హనుమంతరాయ పాల్గొన్నారు.

## జిల్లాలోవేసవి క్రీడల శిక్షణ శిబిరాలు

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 28** ములుగు జిల్లాలో వేసవి క్రీడలు శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు మానేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ %ఽ% చైర్ పర్సన్, డి ఎస్ ఏ వారి అనుమతితో మే నెల 1 నుండి 6జూన్ వరకు నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కేటాయింపు వివరములు ఇందువెంట జత పరుచనైనది. ఈ క్యాంప్ నిర్వహణకై మొత్తం 14 రాగా అందులో నుండి వారి వారి అర్హతలను, శిబిరం యొక్క ప్రదేశాని బట్టి, కొత్త వారికి, గ్రామీణ ప్రాంతం వారికి ప్రాముఖ్యాన్ని ఇస్తూ 10 శిబిరాలను కేటాయించడం జరిగినది. రాబోయే వేసవి సెలవులలో, ఈ శిక్షణ శిబిరాలను ఉపయోగించుకొని ఆసక్తి కలిగిన క్రీడలో తమ నైపుణ్యాలను తీర్చి దిదుకొనే విధముగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తుల. రవి, ములుగు జిల్లా వారు కోరుతున్నారు. ప్రవేశాల ( అడ్మిషన్) కొరకై సంబందిత శిబిరము ఇంచార్జ్ లను ఫోన్ ద్వార గాని లేదా వ్యక్తిగతంగా గాని సంప్రదించగలరు. సహకార సమాచారం కొరకై 7330326241 నందు సంప్రదించ గలరు. బాలబాలికలలో మరియు యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు ఈ వేసవి శిక్షణా శిబిరాల ద్వారా పదును పెట్టుకునేలా మీ సహకారాన్ని అందించగలరని కోరుచున్నాము.


## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్,పండ్ల పంపిణీ చేసిన మైనంపల్లి



**మల్కాజిగిరి పల్లె వెలుగు** మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్ట్ మనోహర్ సోదరుడు కీర్తిశేషులు బోడికే నరేష్ 4వ వర్ధంతి సందరరేగా సోమవారం వి వై ఎం ఎల్ అమ ృత ధార ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎం జె ఎఫ్ జాతీయ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరయ్యారు.వారి చేతుల మీదుగా నరేష్ కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులుతో కలసి రోగులకు బ్రెడ్,పండ్లను పంపిణీ చేశారు.ఈ సందరరేగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ట్రస్ట్,కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని సమాజ సేవ చేస్తే అంత మంచే జరుగుతుంద తెలిపారు.అనంతరం తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జర్నలిస్ట్ మనోహర్ కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు కాకుండా వర్గీకరణ ఉద్యమంలో కూడా ముందున్నారని సమాజంలో కష్టపడే తత్వాన్ని తెలుసుకున్న వారే సేవను చేయగలుగుతారని వారి సేవలు ఉద్యమానికి,ప్రజలకు ముందు మరిన్ని అందించాలని కోరుతున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత,ఎ ఓ డాక్టర్ సంగీత్ కుమార్,సీనియర్ హైకోర్టు అడ్వకేట్ నజీర్ హైమద్,ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా నాయకులు విజయ రావు మాదిగ,ఎంజీఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామక ృష?, సీనియర్ జర్నలిస్టు సంగమేశ్వర్,విశాల్ యాదవ్, తేజ,కుమ్మరి రాజు,మహేందర్ యాదవ్,జ్యోతి కుమార్,తుపాకుల రమేష్, ఎన్.వెంకటరమణ,కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మి కాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,జీడి సంపత్,పిట్టల నాగరాజు, శ్రీనివాస్,మాదాసు ఆంజనేయులు,జన్ను సాగర్, పార్థసారధి,నరేష్,మాదాసు ఇస్తారి,యాది నాతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ బాలయ్యకు వెల్లువెత్తుతున్న ప్రశంసలు

తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, హిందూపురం ఎమ్మెల్యే,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ నందమూరి బాలక ృష? పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారం పొందారు. ప్రదానోత్సవ కార్యక్రమానికి బాలయ్య తెలుగుదనం ఉట్టి పడేలా పంచె కట్టుతో హాజరయ్యారు. సినీ రంగానికి బాలక ృష? సేవలను గుర్తించి కేంద్రం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. తెలుగు జాతికి, భాషకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టారు బాలక ృష?. తన సుదీర్ఘ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలలో నటించారు. ఇప్పటికీ యువ కథానాయకులకు దీటుగా వరుస సినిమాల్లో నటిస్తూ తన క్రమశిక్షణను, కళామతల్లిపట్ల ఉన్న అంకిత భావాన్ని చాటారు. మాస్, యాక్షన్ చిత్రాలతో పాటు, పౌరాణిక, చారిత్రక, సాంఘిక పాత్రలలో కూడా తనదైన నటనతో మెప్పించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు బాలయ్య. గతంలో కూడా అనేక ఫిలింఫేర్, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలు అందుకున్నారు బాలక ృష?. ఇవాళ పద్మభూషణ్ అవార్డు అందుకున్న తరుణంలో బాలయ్యకు ప్రశంసలు కురిపిస్తున్నారు.వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మంత్రులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీడీపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన నేతలు తమ అభినందనలను వివిధ రూపాల్లో తెలియచేస్తున్నారు.




# చెట్టెక్కి పహల్గామ్ మారణహోమం చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్..

**పహల్గామ్ ఉగ్రదాడిలో కీలక సాక్షిగా స్థానిక ఫోటోగ్రాఫర్**
**దాడిని వీడియో తీసిన ఫోటోగ్రాఫర్**
**పర్యాటకులకు రీల్స్ చేస్తుండగా కాల్పులు**
**ప్రాణభయంతో చెట్టెక్కి ఘటనను రికార్డ్ చేసిన వైనం**
**ఎన్ఐఏ దర్యాప్తులో ఈ వీడియో అత్యంత కీలకం**
**ఫోటోగ్రాఫర్ భద్రత ద ృష్ట్యా వివరాలు గోప్యం**

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఘోర ఉగ్రదాడి కేసులో ఊహించని వ్యక్తి కీలక సాక్షిగా మారాడు. హనీమూన్ జంటలు, పర్యాటకులకు అందమైన రీల్స్ చేస్తూ పేరుగాంచిన ఒక స్థానిక ఫోటోగ్రాఫర్, ఇప్పుడు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అత్యంత ముఖ్యమైన ఆధారాలు అందించాడు. ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించగానే ప్రాణభయంతో పరుగెత్తి, సమీపంలోని ఓ చెట్టు ఎక్కిన ఆ ఫోటోగ్రాఫర్, అక్కడ నుంచే కింద జరుగుతున్న మారణహోమాన్ని తన కెమెరాలో బంధించాడు. ఏప్రిల్ 22న పహల్గామ్ సమీపంలోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన బైసరన్ మైదానంలో ఈ ఘోరం జరిగింది. సాధారణంగా కొత్త జంటలు, పర్యాటకులతో కళకళలాడే ఈ ప్రశాంత ప్రదేశంలో, ఆనంద క్షణాలను చిత్రీకరించే ఈ ఫోటోగ్రాఫర్.. అనుకోకుండా భయానక ద ృశ్యాలను రికార్డ్ చేయాల్సి వచ్చింది. ఉగ్రవాదులు కాల్పులు జరుపుతుండగా, అతను ధైర్యం చేసి చెట్టుపై నుంచి వీడియో తీశాడు. ప్రస్తుతం అతని భద్రత ద ృష్ట్యా వివరాలను గోప్యంగా ఉంచారు. ఈ ఫోటోగ్రాఫర్ తీసిన వీడియోలు ఎన్ఐఏ దర్యాప్తునకు అమూల్యమైనవిగా మారనున్నాయని అధికారులు భావిస్తున్నారు. దాడి జరిగిన తీరును పునర్నిర్మించడానికి, ఉగ్రవాదులను గుర్తించడానికి ఈ ద ృశ్యాలు సహాయపడతాయని భావిస్తున్నారు. దర్యాప్తు ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇద్దరు ఉగ్రవాదులు దుకాణాల వెనుక నుంచి హఠాత్తుగా బయటకు వచ్చి, కొందరు బాధితులను 'కల్మా' చదవమని ఆదేశించి, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చి చంపారు. దీంతో పర్యాటకులు భయంతో పరుగులు తీశారు. అదే సమయంలో జిప్‌లైన్ ప్రాంతం నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. మొత్తం నలుగురు ఉగ్రవాదులు (ముగ్గురు పాకిస్థానీయులు, ఒక స్థానికుడు ఆదిల్ థోకర్) ఈ దాడిలో పాల్గొన్నట్లు సమాచారం. దాడికి ముందు ఈ ఉగ్రవాదుల బ ృందం సుమారు 22 గంటల పాటు అటవీ ప్రాంతంలో నడిచి, పహల్గామ్ లోయలోకి ప్రవేశించినట్లు విచారణలో వెల్లడైంది. ఉగ్రవాదులు ఏకే47 రైఫిళ్లు, ఎం4 కార్బైన్ వంటి అత్యాధునిక ఆయుధాలను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. దాడి అనంతరం ఘటనా స్థలం నుంచి ఉగ్రవాదులు రెండు మొబైల్ ఫోన్లను అపహరించుకుపోయినట్లు తెలిసింది. వీటిలో ఒకటి పర్యాటకుడికి చెందింది కాగా, మరొకటి స్థానికుడిదిగా గుర్తించారు. ఈ ఫోన్ల ఆధారంగా కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఎన్ఐఏ సేకరించిన వివిధ వీడియో ఫుటేజీలు, ఇతర ఆధారాల ద్వారా దాడికి సంబంధించిన పూర్తి వివరాలను రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.



# జిల్లాలోవేసవి క్రీడల శిక్షణ శిబిరాలు

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 28 పల్లె వెలుగు** ములుగు జిల్లాలో వేసవి క్రీడలు శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు మానేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ %d% చైర్ పర్సన్, డి ఎస్ ఏ వారి అనుమతితో మే నెల 1 నుండి 6జూన్ వరకు నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాల కేటాయింపు వివరములు ఇందువెంట జత పరుచనైనది. ఈ క్యాంప్ నిర్వహణకై మొత్తం 14 రాగా అందులో నుండి వారి వారి అర్హతలను, శిబిరం యొక్క ప్రదేశాని బట్టి, కొత్త వారికి, గ్రామీణ ప్రాంతం వారికి ప్రాముఖ్యాన్ని ఇస్తూ 10 శిబిరాలను కేటాయించడం జరిగినది. రాబోయే వేసవి సెలవులలో, ఈ శిక్షణ శిబిరాలను ఉపయోగించుకొని ఆసక్తి కలిగిన క్రీడలో తమ నైపుణ్యాలను తీర్చి దిదుకొనే విధముగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తుల. రవి, ములుగు జిల్లా వారు కోరుతున్నారు. ప్రవేశాల ( అడ్మిషన్) కొరకై సంబందిత శిబిరము ఇంచార్జ్ లను ఫోన్ ద్వార గాని లేదా వ్యక్తిగతంగా గాని సంప్రదించగలరు. సహకార సమాచారం కొరకై 7330326241 నందు సంప్రదించ గలరు. బాలబాలికలలో మరియు యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు ఈ వేసవి శిక్షణా శిబిరాల ద్వారా పదును పెట్టుకునేలా మీ సహకారాన్ని అందించగలరని కోరుచున్నాము.

**డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీస్ :: ములుగు డిస్ట్రిక్ట్** డీటెయిల్స్ అఫ్ ది వెన్యూస్ సెలెక్టెడ్ టూ కండక్ట్ అనుయేల్ సమ్మర్ కోచింగ్ క్యాంపు %-- 2025

నేమ్ అఫ్ ది అప్లికేన్ట్ డిస్కప్లైన్‌జి ప్రపోస్డ్ విన్యూ ఫర్ ది క్యాంపు కాంటాక్ట్ నంబర్స్:.

1.పి. సందీప్ నేత్ర
క్రికెట్‌జి
ఆపోజిట్. అఫ్ ది ఫైర్ స్టేషన్ గ్రౌండ్, ములుగు
9030130727 2.ఎండీ.నజీర్ హుస్సేన్
కరాటేజి క్రీడా ప్రాంగణం, ఏటూరునాగారం.
955048361 3.పి.జనార్దన్
కబడ్డీజి జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్, మల్లంపల్లి.
9000336562 4.పి. మోహన్ లాల్
సైక్లింగ్ ప్రైమరీ స్కూల్, మదనపల్లి
9948817431, 9391410612
5.కె. సతీష్
రెస్టులింగ్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్, వెంకటాపూర్.
9676534013 6. జి. హనుమంత్ టెకవండో కేఫడ్ గ్రౌండ్, వెంకటాపురం.
9553782024 7 . కె. శ్రీమతి యోగజి ఏ హెచ్ ఎస్ ఇంటర్ ( జి) కాలేజీ, జగన్నపేట.
8978346864 8. వి. నవీన్ వాలీబాల్‌జి ప్రైమరీ స్కూల్, కొయ్యవీరాపురం.
7995312983 9. పి. కుమారస్వామి హ్యాండబాల్ క్రీడా ప్రాంగణం, ఏటూరునాగారం.
9666485815 10. ఎండి . కరిష్మా అథ్లెటిక్స్ క్రీడా ప్రాంగణం, ఆకులవారి ఘనపూరం
8522034971

# ప్లాస్టిక్ వాడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి**
ఏ షాపింగ్ లో చుసిన ప్లాస్టిక్ కవర్లు. ఈ ప్లాస్టిక్ వాడకం ఎంత ప్రమాదం జనాలకు తెలియదు. ఇదే విషయం లో అనంతపురం కలెక్టరేట్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమలుపై సంబంధిత శాఖ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ప్లాస్టిక్ వాడకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగే దుషాలీతాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# కాంగ్రెస్ ఇన్ఛార్జ్, చిప్పగిరి లక్ష్మినారాయణ హత్యకు కారణాలు ఏమై ఉండవచ్చు..?



**గుంతకల్ అనంతపురం జిల్లా ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** గుంతకల్లు వద్ద చిప్పగిరి లక్ష్మీ నారాయణ(58) ఆదివారం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యకు పాత కక్షలే కారణమా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2006 కర్నూలు కేడీసీసీ మాజీ ఛైర్మన్ వైకుంఠం దంపతుల హత్య కేసులో లక్ష్మీనారాయణ 7వ నిందితుడు. ఈ కేసును 2019లో కోర్టు కొట్టివేసింది. ఈయన అనంతపురం జిల్లాలో పలు పంచాయితీలు చేస్తారని సమాచారం. హత్యకు ఈ రెండు కారణాలై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ట్రాఫిక్ పై ఎస్పీ జగదీశ్ సమీక్ష




**ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం నగరంలో సోమవారం అనంత జిల్లా పోలీస్ కన్వెన్షన్ హాలులో ట్రాఫిక్, నగర పోలీసులతో ఎస్పీ జగదీశ్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా అంకితభావంతో, సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ యాక్సిడెంట్ జరగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

# గోరంట్ల మాదవ్ కండీషన్ బెయిల్ మంజూరు

**హిందూపూర్ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 27 పల్లె వెలుగు ప్రతినిధి** వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా కోర్టు ఆయనకు కండీషన్ బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు ప్రతి శనివారం నగరంపాలెం పోలీస్ స్టేషన్లో రెండు నెలలు సంతకం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. చేబ్రోలు కిరణ్ పై దాడికి యత్నం కేసులో గోరంట్ల మాధవ్ అరెస్టై రాజమండ్రి సెంట్రల్ ఉన్న విషయం తెలిసిందే.




# పద్మభూషణ్ అవార్డు అందుకున్న హీరో నందమూరి బాలకృష్ణ

**హిందూపురం సత్యసాయి జిల్లా ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** నటసింహం నందమూరి బాలక ృష? రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. 2025 ఏడాదికి సంబంధించి కేంద్రం మొత్తం 139 మందికి పద్మ అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి అవార్డులను అందజేయగా నందమూరి బాలక ృష? పంచెకట్టులో హాజరై అవార్డు అందుకున్నారు.




# రెడ్స్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

**కదిరి సత్యసాయి జిల్లా ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని మత కులాల పెద్దలకు అవగాహన కల్పించే విధంగా కరపత్రాలను విడుదల చేశారు. రెడ్స్ స్వఛరేద సంస్థ అధ్యక్షురాలు భానుజా ఆధ్వర్యంలో.. సోమవారం కదిరి స్థానిక రోడ్డు భవనాల అతిథి గ ృహంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాల్య వ్యాహాలను అరికట్టణములో ప్రధాన పాత్ర పోషిస్తున్న వారందరికీ రేట్స్ స్వఛరేద సంస్థ అధ్యక్షురాలు భానుజా అభినందనలు తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం అందివ్వాలని భానుజా విజ్ఞప్తి చేశారు.




# మట్కా నిర్వాహకుడి అరెస్ట్

**తాడిపత్రి అనంతపురం జిల్లా ఏప్రిల్ 28 పల్లె వెలుగు ప్రతినిధి** తాడిపత్రి మండలంలో మట్కా స్థావరాలపై సోమవారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. రావివెంకటాంపల్లిలో ఒక వ్యక్తి మట్కా నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. అతడి నుంచి రూ. 5వేల నగదుతో పాటు మట్కా చీటీలు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com